## సెప్టెంబరు చివరి నాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాలు తేలుస్తాం: మంత్రి నారాయణ

మొదటి పేజి తరువాయి

14 రోడ్లు నిర్మించేందుకు రూ.2,500 కోట్ల మేర మున్సిపల్ అధికారులు టీడీఆర్ బాండ్లు జారీ చేయగా, అందులో వైసీపీ నేతలు భారీగా అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు రావడం తెలిసిందే. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ టీడీపీ బాండ్ల జారీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. దీనిపై ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పందించారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విచారణకు కమిటీ వేశామని వెల్లడించారు. సెప్టెంబరు చివరినాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాల నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు. కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. టీడీఆర్ బాండ్లలో వేల కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయని, వైసీపీ పాలనలో అవినీతిని కొత్త పుంతలు తొక్కించారని మంత్రి నారాయణ విమర్శించారు. ఇక, పురపాలక శాఖలోని సమస్యలను 6 నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు. సెప్టెంబరు 13న రాష్ట్రంలో మరో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని వెల్లడించారు.

## విశాఖలో అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ.. భరతమాత సేవ కోసం పోటా పోటీగా...

అమరావతి: అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ విశాఖలో ప్రారంభమైంది. సెప్టెంబర్ 5 వరకు జరిగే ఈ రిక్రూట్మెంట్ ర్యాలీలో ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన అభ్యర్థులు హాజరవుతున్నారు. విశాఖ పోర్ట్ డైమండ్ జూబ్లీ స్టేడియంలో ఈ ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. అర్ధరాత్రికి భారీగా అభ్యర్థులు చేరుకున్నారు. అయితే రాత్రి భారీ వర్షం విశాఖలో కురవడంతో.. ఫిజికల్ టెస్ట్ లో రన్నింగ్ ఈవెంట్ ను బీచ్ రోడ్డుకు మార్చారు. ప్రత్యేక బస్సుల్లో ఫోర్త్ స్టేడియం నుంచి అభ్యర్థులను బీచ్ రోడ్డుకు తరలించారు. అక్కడ బ్యాచ్‌కు 100 మంది చొప్పున 16 వందల మీటర్ల రన్నింగ్ లో ఎంపిక నిర్వహిస్తున్నారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్, స్టోర్ కీపర్ టెక్నికల్ విభాగాల్లో అభ్యర్థులు పోటీ పడుతున్నారు. రిటర్న్ టెస్ట్ పాస్ అయిన అభ్యర్థులు.. ఫిజికల్ టెస్ట్ కు హాజరవుతున్నారు. ఫిజికల్ టెస్ట్ పాస్ అయిన తరువాత మెడికల్ టెస్ట్ ఉంటుంది. బీచ్ రోడ్ లో 1600 మీటర్ల రన్నింగ్ క్వాలిఫై అయిన అభ్యర్థులకు.. మళ్లీ పోర్ట్ స్టేడియం కు తరలిస్తున్నారు. అక్కడ ఫిజికల్ టెస్ట్ లోని పరీక్షలు నిర్వహిస్తారు. రిక్రూట్మెంట్ జరిగే ప్రాంతంలో యాంబులెన్సు, మెడికల్ వాటర్ ఫెసిలిటీని ఏర్పాటు చేశారు. ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి మేజర్ శశాంక్ ఎంపికల ప్రక్రియలను పర్యవేక్షిస్తున్నారు. అగ్నివీర్ ఫిజికల్ టెస్ట్ కోసం అభ్యర్థులు భారీగా హాజరవుతున్నారు. రోజుకు 1000 మంది చొప్పున అభ్యర్థులకు ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నారు. తొలి రోజు 876 మంది హాజరయ్యారు. ఎలాగైనా ఈ సెలక్షన్స్ లో పాసై.. నాలుగేళ్లపాటు దేశానికి సేవ చేయాలనే కృత నిశ్చయంతో ఉన్నారు అభ్యర్థులు. బీచ్ రోడ్ లో 1600 మీటర్ల ఫిజికల్ రన్నింగ్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పది రోజులపాటు సాగే ఈ ర్యాలీలో.. వర్షం కురిస్తే బీచ్ రోడ్లో రన్నింగ్ నిర్వహిస్తారు. లేకుంటే ఫోర్త్ స్టేడియం లోనే ఫిజికల్ టెస్ట్ కు సంబంధించిన అన్ని పరీక్షలు నిర్వహిస్తారు. అడ్మిట్ కార్డుతో పాటు ఆధార్ కార్డు కచ్చితంగా అభ్యర్థులు తీసుకురావాల్సి ఉంటుందని అంటున్నారు అధికారులు.

## అనాథ, పేద పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మహోన్నత వ్యక్తి ఆమె

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆ మ హోనీ యురాలికి మన స్ఫూర్తిగా నివాళులు అర్పిస్తున్నట్టు ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తెలిపారు. పేద ప్రజలు, రోగ పీడితులు, కుష్టు వ్యాధిగ్రస్తులు, అనాథ పిల్లలే తన ఆస్తిగా భావించి... వారందరినీ అక్కున చేర్చుకున్న మానవతామూర్తి మదర్ థెరిసా అని కీర్తించారు. ఎంతోమంది అనాథలు, అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. అంతేకాకుండా... అనాథ, పేద పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మహోన్నత వ్యక్తి ఆమె అని అభివర్ణించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడ నగరంలోని నిర్మల్ హృదయ్ భవన్ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేలా వారికి సహాయ సహకారాలు అందించామని జగన్ వెల్లడించారు. ఆ భవనం కాంప్లెక్స్ ను ఆనాడు తానే ప్రారంభించానని, అందుకు ఎంతో సంతోషిస్తున్నానని తెలిపారు. దీనికి సంబంధించిన ఫొటోలను కూడా జగన్ పంచుకున్నారు.

## రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

మొదటి పేజి తరువాయి

కేటీఆర్ రాష్ట్రంలో పెరుగుతున్న డెంగీ మరణాలపై ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. 'తెలంగాణ లో డెంగీ మరణాలు లేవని ప్రభుత్వం చెబుతోంది. కానీ, వార్తా పత్రికల్లో మాత్రం ఒక్కరోజులో ఐదు మంది డెంగీతో చనిపోయినట్లు కథనాలు వచ్చాయి. డెంగీతో మరో ముగ్గురు చనిపోయినట్లు ఇవాళ కూడా వార్తా పత్రికల్లో వార్తలు ఉన్నాయి. ఈ డేటాను ఎవరు దాచిపెడుతున్నారు..? ఎందుకు దాచిపెడుతున్నారు..? అని కేటీఆర్ మండిపడ్డారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడా మందులు, బెడ్స్ లేవు. చాలా ఆసుపత్రుల్లో ఒక్కో బెడ్‌పై ముగ్గురు, నలుగురు రోగులు ఉండి చికిత్స పొందుతున్న దారుణపరిస్థితి' అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితిని సీరియస్‌గా పరిగణించి, రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని రాష్ట్ర ప్రధానకార్యదర్శి శాంతికుమారిని కేటీఆర్ కోరారు. అలాగే వివిధ వార్తా పత్రికల్లో డెంగీ మరణాలపై ప్రచురితమైన కథనాల తాలూకు క్లింపింగ్స్‌ను ఈ ట్వీట్‌కు కేటీఆర్ జత చేశారు.

## లడఖ్ లో కొత్తగా 5 జిల్లాలు... మోదీ సర్కారు నిర్ణయం

మొదటి పేజి తరువాయి

లడఖ్ లో కొత్తగా ఐదు జిల్లాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు కేంద్ర హోంశాఖ ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయంతో ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రభుత్వ సేవలను ఇంటి వద్దే పొందే అవకాశం లభిస్తుందని హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు లడఖ్ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. అయితే, లడఖ్ వాసులు తమకు రాష్ట్ర హోదా కావాలని డిమాండ్ చేస్తుండగా... కేంద్రం మాత్రం మరో ఐదు జిల్లాలను ఏర్పాటు చేయడం గమనార్హం. కొత్త జిల్లాల పేర్లను కూడా అమిత్ షా ప్రకటించారు. అవి... జాంస్కర్, ద్రాస్, షామ్, నుబ్రా, ఛాంగ్ థాంగ్. ఈ ఐదు కొత్త జిల్లాలతో లడఖ్ లో మొత్తం జిల్లాల సంఖ్య ఏడుకు చేరిందని చెప్పారు. లడఖ్ సర్వతోముఖాభివృద్ధికి, ప్రజలకు మెరుగైన అవకాశాల కల్పన, మెరుగైన పాలన అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా మరోమారు పేర్కొన్నారు. అభివృద్ధి వైపు లడఖ్ చేస్తున్న ప్రయాణంలో కొత్త జిల్లాల ఏర్పాటు నిర్ణయం మరో ముందడుగు అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. లడఖ్ వాసులకు ఆయన అభినందనలు తెలిపారు.

## కోల్?కతా వైద్యురాలి? హత్యాచార ఘటన.. అమెరికాలో వైద్యుల నిరసన!

మొదటి పేజి తరువాయి




దీంతో బాధితురాలికి మద్దతుగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. నిందితులను కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అందరూ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఇదిలా వుంటే.. ఈ హత్యాచార ఘటనపై తాజాగా అమెరికాలోనూ పలువురు వైద్యులు ఆందోళన బాటపట్టారు. విధి నిర్వహణలో హత్యాచారానికి గురైన ట్రైనీ డాక్టర్‌కు న్యాయం జరిగేందుకు అంతా కలిసి రావాలంటూ ఈ సందర్భంగా వైద్యులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే వారు ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రాణాలు కాపాడే వైద్యుల ప్రాణాలను రక్షించాలని డాక్టర్లు నినదించారు. ఈ నిరసనల్లో పాల్గొన్నవారిలో హ్యూస్టన్, టెక్సాస్ మెడికల్ సెంటర్‌కు చెందిన వైద్యులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఉన్నారు. వీరిలో చాలా మంది ఇండియాలో వైద్య శిక్షణ పొందడం గమనార్హం. భారత్‌లోని ఆసుపత్రులలో వైద్యులపై హింసను అరికట్టడానికి, నిందితులను శిక్షించడానికి నిర్ణయాత్మక సమర్థవంతమైన చట్టం లేకపోవడంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వారు తెలిపారు. ఏళ్లుగా అందరినీ ఈ సమస్య కలవరపెడుతోందన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యుల ప్రాణాలకే రక్షణలేకుంటే ఎలా? అని డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

# వలంటీర్ల పై చంద్రబాబు కీలక నిర్ణయం!

మొదటి పేజి తరువాయి



ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్ చొప్పున నియ మించారు. వీరి ద్వారా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల గుర్తింపు, ప్రభుత్వ సేవల వివరాలను తెలియజేస్తూ వచ్చారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ముందు టీడీపీ, జనసేన కూటమి అధి కారం లోకి వస్తే వలంటీర్ వ్యవస్థను ఎత్తేస్తారని వైసీపీ తీవ్రంగా ప్రచారం చేసింది. వలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా 2.30 లక్షల మంది ఉండటంతో టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అప్రమత్త మయ్యారు. తాము అధికారం లోకి వచ్చినా వలంటీర్ వ్యవస్థను రద్దు చేయబోమని స్పష్టం చేశారు. అంతేకాకుండా జగన్ ప్రభుత్వం వలంటీర్లకు నెలకు రూ.5 వేలే ఇచ్చిందని.. తాము అధికారంలోకి వస్తే నెలకు రూ.10 వేలు చొప్పున ఇస్తామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అయితే కూటమి అధి కారంలోకి వచ్చి దాదాపు మూడు నెలలవుతున్నా ఇంతవరకు వలంటీర్ల విషయం తేల్చడం లేదు. ప్రధానంగా వలంటీర్లను గత ప్రభుత్వం ఇంటి వద్దే లబ్ధి దారులకు పింఛన్ల పంపిణీకి వాడుకుంది. ప్రతి నెలా 1నే వలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు గత ప్రభుత్వం పెన్షన్ ఇచ్చింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చాక గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, ఇతర ఉద్యోగుల ద్వారా పింఛన్ల పంపిణీ చేస్తోంది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నెలలో మొదటి రెండు రోజుల్లోనే పింఛన్ల పంపిణీని కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. అంతేకాకుండా పింఛన్ ను ఒకేసారి రూ.1000 పెంచింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమను పట్టించుకోకపోవడంతో వలంటీర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఎమ్మెల్యేలు, మంత్రులకు వినతిపత్రాలు అందజేశారు. కాగా ఎన్నికల ముందు లక్ష మందికి పైగా వలంటీర్లతో వైసీపీ నేతలు రాజీనామాలు చేయిం చారు. ఎన్నికల ప్రక్రియలో వలంటీర్లను వాడుకోవద్దంటూ ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఎన్నికల ప్రచారంలో వలంటీర్ల సేవలను వాడుకుని లబ్ధి పొందడానికి వైసీపీ నేతలు వారితో రాజీనామా చేయించారు. మళ్లీ తామే అధికారంలోకి వస్తామని.. అప్పుడు తిరిగి వలంటీర్లుగా తీసుకుంటామని భరోసా ఇచ్చారు. వైసీపీ నేతల మాటలు నమ్మిన వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి వారి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో వలంటీర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమను విధుల్లోకి తీసుకోవాలని ఎమ్మెల్యేలు, మంత్రులకు మొర పెట్టుకుంటున్నారు. వైసీపీ నేతల ఒత్తిళ్లు, బెదిరింపులతోనే తమ ఉద్యోగాలకు రాజీనామా చేశామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ శివప్రసాద్ కీలక ప్రకటన చేశారు. వలంటీర్లను కొనసాగిస్తామని తెలిపారు. వారి సేవలను వాడుకుంటామన్నారు. అలాగే గత రెండు నెలలుగా నిలిచిపోయిన వారి జీతాలను కూడా చెల్ మని లిస్తాని ప్రక టించారు. ఈ మేరకు ఆర్థిక శాఖకు జీతాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపామచెప్పారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వారికి నెలకు రూ.10 వేలు ఇస్తామని వెల్లడించారు. దీంతో వలంటీర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఉద్యోగాలకు రాజీనామా చేసినవారిని తిరిగి తీసుకునే ఉద్దేశంతో ప్రభుత్వం లేదని తెలుస్తోంది.

# జగన్ జీపీఎస్ నే మోడీ యూపీఎస్ నా ?

మొదటి పేజి తరువాయి

దాంతో పాటు పెరిగిన జీవిత కాలం నామినీగా ఉన్న వారికి ఇచ్చే ఫ్యామిలీ పెన్షన్ ఇవన్నీ కలుపుకుంటూ ఒక ప్రభుత్వ ఉద్యోగికి కనీసంగా వందేళ్ళ పాటు ప్రభుత్వం జీతం పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్ కింద కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇది అంతకంతకు పెను భారంగా మారుతోంది. ఖజా నాకు చిల్లు పెడుతోంది. వచ్చే రూపా యలో జీతాలు పెన్షన్లకు తొంబై పైసలు ఖర్చు పోతూ ఉంటే ఇక అభివృద్ధికి సంక్షేమానికి ఎక్కడ నుంచి తెచ్చి ఖర్చు చేయాలి అన్న చర్చ కూడా ఉంది. రిజర్వ్ బ్యాంక్ కూడా పాత పెన్షన్ విధానం అయితే రాష్ట్రాలు అప్పుల కుప్ప అవుతాయని హెచ్చరించింది. ఈ క్రమంలో 2004 తరువాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కొలువులలో చేరిన వారికి కొత్త పెన్షన్ విధానం అమలు చేసేలా విధానాలను రూపొందించారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ గా దానికి పేరు పెట్టారు. దీని ద్వారా వీలైనంత వరకూ ఖర్చు తగ్గించుకునేందుకు ప్రభుత్వాలు చూస్తున్నాయి. అయితే రాష్ట్రాలు ఆర్థిక పరిస్థితులు బాగుంటే పాత పెన్షన్ విధానం అమలు చేసుకోవచ్చు అని ఈ చట్టంలో నాడే కేంద్రం వెసులుబాటు ఇచ్చింది. అయితే ఈ రోజున దేశమే అప్పుల్లో ఉంది రాష్ట్రాలకు ఆ వెసులుబాటు ఎక్కడిదీ. ఎన్నికల్లో ఓట్ల కోసం ఉద్యోగుల మద్దతు కోసం పాత పెన్షన్ స్కీమ్ అమలు చేస్తామని చెబుతున్నా ఆచరణలో మాత్రం చేయలేక చేతులు ఎత్తేస్తున్నారు. దానికి ఉదాహరణ 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం సీపీఎస్ ని రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. కానీ అయిదేళ్ల కాలంలో అమలు చేయలేదు. దాని ప్లేస్ లో జీపీఎస్ ని తెచ్చింది. అంటే గ్యారంటీ పెన్షన్ స్కీమ్ అన్న మాట. అయితే ఉద్యోగులు దీనిని వ్యతిరేకించారు. టీడీపీ కూటమికి ఓటేశారు. టీడీపీ



కూటమి పాత పెన్షన్ స్కీమ్ ని తిరిగి తెస్తుందని ఆశగా చూస్తున్నారు. అయితే అదంతా ఈజీ కానే కాదు. జగన్ చేసినదే బెటర్ అన్న చర్చ కూడా అప్పట్లో ఆర్థిక నిపుణులతో పాటు మేధావులలోనూ వచ్చింది. అటు పాత పెన్షన్ కాకుండా ఇటు సీపీఎస్ కాకుండా వయా మీడియాగా తెచ్చిన జీపీఎస్ వల్ల ఉద్యోగులకు బాగానే లాభాలు ఉంటాయని తేల్చిన వారూ ఉన్నారు. అయితే ఉద్యోగులలో పాత పెన్షన్ విధానం మీద మోజు పోలేదు. ఈ క్రమంలో కేంద్రం ఇపుడు కొత్త ఉద్యోగుల కోసం తెచ్చిన ఏకీకృత పెన్షన్ విధానం అంటే యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ జగన్ తెచ్చిన జీపీఎస్ విధానంగానే ఉంది అని అంటున్నారు. ఒక విధంగా ఏపీలో వైసీపీ ప్రభుత్వం చూపిన దారిలో కేంద్రం అడుగులు వేసింది అని వైసీపీ నేతలు చెబుతున్నారు ఏపీలో నాటి సీఎం వైయస్ జగన్ తీసుకొచ్చిన గ్యారెంటీ పెన్షన్ స్కీం (జీపీఎస్) తరహాలోనే కేంద్రం కూడా యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్)కి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. యూపీఎస్ లో చూస్తే కనుక ఒక కొత్త ఉద్యోగ విరమణ తర్వాత చివరి జీతం బేసిక్‌లో 50 శాతం పెన్షన్‌గా అందచేయాలని నిర్ణయించారు. నిజానికి జగన్ తెచ్చిన జీపీఎస్ లోనూ ఇదే విధానం ఉంది. ఆ విధంగా చేయడం వల్ల సీపీఎస్ కంటే కూడా గరిష్టంగా ఉద్యోగి లాభాన్ని పొందుతాడు అని నాడు వైసీపీ నేతలు వివరించారు. కానీ ఉద్యోగులు ఎందుకో ఒప్పుకోలేదు. అయితే ఇదే జీపీఎస్ తరహాలో కేంద్రం తెచ్చిన యూపీఎస్ ను చూసిన వైసీపీ నేతలు మా దారిలోనే కేంద్రం నడచింది కాబట్టి మా జగన్ విజనరీ అంటున్నారు. ఇక జీపీఎస్ ని ఆనాడు వ్యతిరేకించిన టీడీపీ అధినేత ప్రస్తుతం సీఎం చంద్రబాబు కేంద్రం కొత్తగా తెచ్చిన యూపీఎస్ విధానం మీద ఎలా స్పందిస్తారు అని కూడా ప్రశ్నిస్తున్నారు. కేవలం జగన్ పైన కోపంతో ఇన్నాళ్లు జీపీఎస్‌ను వ్యతిరేకించిన చంద్రబాబు పాత పెన్షన్ స్కీం అమలు చేస్తారా లేక జీపీఎస్ అని జగన్ తెచ్చిన దానిని అమలు చేస్తారా అన్నది వైసీపీ సంధిస్తున్న ప్రశ్న. అయితే జీపీఎస్ అంటే ప్రభుత్వ ఉద్యోగులు అసలు అంగీకరించరు. మరి ఏమిటి మాకూటమి ప్రర్గం అన్నది భుత్వమే నిర్ణయించుకోవాలి. అయితే కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ చూపిన బాటలో అదే పేరుతో యూపీఎస్ అని చెప్పి ఇక్కడ ఎన్డీయే సర్కార్ ఉద్యోగులకు దానిని అమలు చేయవచ్చు. ఇంతకంటే అయితే ప్రభుత్వం వద్ద మార్గం. లేదు పాత పెన్షన్ స్కీమ్ అంటే ఖజానా పూర్తిగా ఆరిపోతుంది. ఆ సంగతి అందరి కంటే చంద్రబాబుకే బాగా తెలుసు అని అంటున్నారు.

# టీపీసీసీ చీఫ్ పై పంతం నెగ్గించుకున్న సీఎం రేవంత్.. ఆయనకే పదవి

మొదటి పేజి తరువాయి

అంతకుముందు కాసు బ్రహ్మానంద రెడ్డి ఇలా మాట బలమైన నాయకుడిగా ఉండేవారని చెబుతారు. అయితే, ఇప్పటి తరంలో ఆ స్థాయి గల నాయకులు కష్టమే. కానీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త అధ్యక్షుడి నియామకంలో రేవంత్ తన ముద్ర చూపారనే మాట వినిపిస్తోంది. సుదీర్ఘ తర్జన భర్జనల అనంతరం కాంగ్రెస్ హైకమాండ్ టీపీసీసీ కొత్త అధ్యక్షుడి నియామకాన్ని త్వరలో ప్రకటించనుందనే మాట వినిపిస్తోంది. బీసీకే.. కానీ రేవంత్ చాయిస్ కే.. రేవంత్ మాటను గౌరవిస్తూనే.. డిప్యూటీ సీఎం భట్టి, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ అభిప్రాయానికి విలువిస్తూనే.. కొత్త అధ్యక్షుడిగా బీసీ వర్గానికి చెందిన నాయకుడికి పగ్గాలు ఇవ్వనున్నట్లు సమాచారం. చివరి వరకు పలువురు పోటీ పడినా.. సీఎం రేవంత్ సూచించిన నాయకుడి వైపు అధినాయకత్వం మొగ్గు చూపిందని చెబుతున్నారు. సోమ లేదా మంగళవారాల్లో కొత్త అధ్యక్షుడిని ప్రకటిస్తారని పేర్కొంటున్నారు. కాగా, బీసీ, గిరిజన, ఎస్సీ నేతల నుంచి ముగ్గురి పేర్లపై ప్రధానంగా చర్చ జరిగిందని.. బీసీని ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. అదికూడా రేవంత్ సూచించిన నాయకుడికే పగ్గాలు ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. ఆయనకేనా..? సీఎం రేవంత్ అభిప్రాయానికి విలువిచ్చిన కాంగ్రెస్ హై కమాండ్.. టీపీసీసీ చీఫ్ గా కొత్తగా ప్రజాప్రతినిధి అయిన నాయకుడికే అవకాశం ఇస్తుందని సమాచారం. ఈయన సామాజిక వర్గానికే చెందిన మాజీ ప్రజాప్రతినిధి పోటీ పడినప్పటికీ.. రేవంత్ ఎంపిక ప్రకారం కొత్త నాయకుడికే ఓటు వేసినట్లు పేర్కొంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు.. 2028 లక్ష్యంగానూ ఈ ఎంపిక చేపట్టినట్లు సమాచారం. ఇంతకూ ఎవరా చాయిస్? టీపీసీసీ చీఫ్ గా రేవంత్ ఎంపిక ఎవరై ఉంటారు? అనేది చూస్తే.. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ఇటీవలే ఎమ్మెల్సీ అయిన బొమ్మ మహేష్ గౌడ్ అని తెలుస్తోంది. రేవంత్ కాంగ్రెస్ లోకి వచ్చినప్పటినుంచి పీసీసీ అధ్యక్షుడు, సీఎం అయిన సమయంలోనూ మహేష్ పూర్తి మద్దతు పలికారు. రేవంత్ కు వ్యతిరేకంగా గళం వినిపించినవారిని అడ్డుకున్నారు. దీంతో తన లక్ష్యాలకు తగినట్లుగా పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు రేవంత్.. టీపీసీసీ చీఫ్ గా మహేష్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. కాగా, రేవంత్ దక్షిణ తెలంగాణకు చెందిన వ్యక్తి కావడంతో.. ఉత్తర తెలంగాణ నేతకి పీసీసీ చీఫ్ ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇక కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్‌ఎస్‌యూఐ నుంచి అనేక హోదాల్లో మహేష్ కాంగ్రెస్ లో పనిచేశారు. జనవరిలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు.

## 15 ఏళ్ల తర్వాత కూల్చివేతలా? హైడ్రా దూకుడుకు హైకోర్టు ప్రశ్నలు

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్ డిసాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ దీని పూర్తి పేరు. పేరుకు తగ్గట్టే హైదరాబాద్ లో ప్రస్తుతం హైడ్రా ఎఫెక్ట్ నడుస్తోంది. జీహెచ్ ఎంసీతో పాటు నగర శివార్లలోని మున్సిపాలిటీలు, గ్రామాల్లోనూ హైడ్రా ఆపరేషన్ కొనసాగుతోంది. అక్రమ కట్టడాలపై హైడ్రా బుల్డోజర్లను ప్రయోగిస్తోంది. చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లో ఆక్రమణలను అడ్డుకుంటోంది. అయితే, గత ఆదివారం తెల్లవారుజామునే రంగంలోకి దిగి గండిపేట మండలంలోని బడా బడా వ్యక్తుల నిర్మాణాలను పడగొట్టింది. తదుపరి లక్ష్యం జంట జలాశయాలు హిమాయత్ సాగర్-గండిపేట పరిరక్షణకు ఉద్దేశించిన జీవో111 నిబంధనలను ఉల్లంఘించి చేపట్టిన నిర్మాణాల కూల్చివేత అనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీంతో వాటి సమీపంలోని జన్వాడలో ఉన్న ఫాం హౌస్ ను కూల్చొద్దంటూ ప్రదీప్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో కోర్టు పలు కీలక ప్రశ్నలు వేసింది. హైడ్రా పరిధులు ఏమిటి? అసలు హైడ్రా పరిధులు ఏమిటి? అంటూ అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ)ని హైకోర్టు ప్రశ్నించింది. కూల్చివేతలు ఏమిటని నిలదీసింది. దీనికి సమాధానంగా ఏఏజీ స్పందిస్తూ.. హైడ్రా ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ అని తెలిపారు. దీంతో స్థలం కొనుక్కున్నవారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటారు కదా.. స్థానిక సంస్థల అనుమతితోనే నిర్మాణాలు చేపడతారు కదా..? 15-20 సంవత్సరాల తర్వాత హైడ్రా వచ్చి అక్రమం అంటూ కూల్చివేస్తే ఎలా? అంటూ హైకోర్టు ప్రశ్నించింది. చెరువుల పరిరక్షకే హైడ్రా హైడ్రా హైదరాబాద్ మహా నగర పరిధిలో చెరువుల పరిరక్షణకే ఏర్పాటైందని ఏఏజీ హైకోర్టుకు తెలిపారు. ప్రదీప్ రెడ్డి అనే వ్యక్తి వేసిన పిటిషన్ కు విచారణ అర్హత లేదని పేర్కొన్నారు. జన్వాడలో ఉన్న ఫాం హౌస్ జీవో 111 పరిధిలోకి వస్తుందన్రు. దీని పరిధిలోని భూములు, ఫాంహౌజ్ లను నీటి పారుదల శాఖ చూస్తోందని వివరించారు. వీటిని కూల్చివేసే హక్కు హైడ్రాకు లేదన్నారు. అయితే కూల్చివేతలపై చర్చించాల్సి ఉందని హైకోర్టు పేర్కొంది.

## ఏపీ ప్రజలకు అన్నా క్యాంటీన్ లపై కడుపు నిండే వార్త!

మొదటి పేజి తరువాయి



ఇప్పటికే ఏపీలోని పేద ప్రజల కోసం ఐదు రూపాయలకే భోజనాన్ని అందిస్తూ అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఇక రాష్ట్రవ్యాప్తంగా మరో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇక ఈ విషయాన్ని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నేడు వెల్లడించారు.

తిరుమలలో శుభవార్త చెప్పిన మంత్రి నారాయణ

ఈరోజు తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి తిరుమల కి వెళ్ళిన మంత్రి నారాయణ విఐపి విరామ సమయంలో తిరుమల స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ పండితులు వేదఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీవారిని దర్శించుకున్న తర్వాత ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన నారాయణ అన్న క్యాంటీన్ ల పైన శుభవార్త చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంతో ఉండాలని శ్రీవారిని కోరుకున్నానని మంత్రి నారాయణ వెల్లడించారు.

రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వంద అన్నా క్యాంటీన్ లు

సీఎం చంద్రబాబు సూచనలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక స్థితిని మెరుగుపరిచే విధంగా మంత్రులందరం కృషి చేస్తున్నామని నారాయణ పేర్కొన్నారు .రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని నారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఇదే సమయంలో పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లను గురించి మాట్లాడిన నారాయణ ఇప్పటికే రాష్ట్రంలో వంద అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

మరో 75 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్

సెప్టెంబర్ 13వ తేదీన మరో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించినట్టు ఆయన వెల్లడించారు. అన్న క్యాంటీన్ల ద్వారా ఉదయం 7:30 గంటల నుండి 10 గంటల వరకు అల్పాహారం, మధ్యాహ్నం 12:30 గంటల నుండి మూడు గంటల వరకు భోజనం, రాత్రి 7:30 నుండి 9 గంటల వరకు రాత్రి భోజనం అయిదు రూపాయలకే అందిస్తున్నారు.

సెప్టెంబర్ 13న అన్నా క్యాంటీన్ ల ప్రారంభం

ఆదివారం మినహా వారంలో అన్ని రోజులు అన్నా క్యాంటీన్ లు రాష్ట్రంలో పేద ప్రజల కోసం అందుబాటులో ఉంటున్నాయి. ఇక ఇదే క్రమంలో మళ్లీ సెప్టెంబర్ 13న మరో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్టు మంత్రి పొంగూరు నారాయణ శుభవార్త చెప్పారు.

# పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో(శుభోదయం న్యూస్)ఆగస్టు 26: పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు పెద్దపల్లి పట్టణం మసీద్ చౌరస్తా నుండి అమర్ చంద్ విగ్రహం వరకు పైడబజార్ నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు రోడ్డు విస్తరణ ఎల్లమ్మ గుండమ్మ చెరువు హనుమాన్ టెంపుల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ టెంపుల్ వరకు రోడ్ల నిర్మాణం కోసం జరుగుతున్న పనులపై మున్సిపల్ కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే



విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో అంతర్గత రోడ్లను కలుపుతూ సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వేసే ఆలోచన చేయడం జరుగుతుందని తెలిపారు ప్రధాన రహదారుల వెంట సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తామన్నారు గతంలో మాదిరిగా కాకుండా రోడ్ల నిర్మాణలు డిజిటలైజేషన్ సిస్టంలో వేసేలా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని రోడ్ల విస్తరణకు చర్యలు చేపడతామన్నారు వచ్చే నెలాఖరులోగా పట్టణంలోని ప్రతి వార్డులో రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు దశల వారిగా ప్రారంభించి త్వరగా పూర్తి చేస్తామని అన్నారు రోడ్లు డ్రైనేజీల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు అభివృద్ధి సంక్షేమమే అజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణాను అరికట్టాలి

## సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



కొమురం భీమ్ జిల్లా, (శుభోదయం న్యూస్): రెబ్బెన మండలం తక్కల్లపల్లి రైల్వే గేట్ వద్ద ఛత్తీస్




ఘడ్ నుంచి వస్తున్న ఐషర్ వ్యాన్ 0178 లో 27 పశువులను తరలిస్తున్నారనే సమాచారంతో స్థానిక భజరంగ్ దళ్ కార్యకర్తలు, గోరక్షకులు, భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి అడ్డుకోవడం జరిగింది. సమాచారం



తెలుసుకున్న సిర్పూర్ శాసన సభ్యులు సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా 10 పశువులు మరణించాయని, వాటిని పోస్టుమార్టం నిమిత్తం తరలించామని నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణా జిల్లా మీదుగా విచ్చలవిడిగా జరుగుతున్నా ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని విమర్శించారు.వెంటనే గోవులు మరియు పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అరుణ్ లోయ,గోళం తిరుపతి,కొలిపాక కిరణ్, రేవేల్లి రాజలింగు, ఘన్ శ్యామ్, వేణుగోపాల్, స్వామి, సతీష్, పూదరి హరీష్, మహేందర్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్): శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం బెల్లంపల్లి పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు స్థానిక పాత బస్టాండ్ లోని లత ఎంటర్ప్రైజెస్ ముందు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణతో చిన్నారులు ఉట్టి కొట్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారుకార్యక్రమంలో 75 మంది బాల బాలికలు కృష్ణుడు గోపికల వేష ధారణ తో పాల్గొన్నారు వీరికి లతా ఎంటర్ప్రైజెస్ నేహా శ్రీనివాస్ బహుమతులు అందజేసి ప్రోత్సహించారు మాతృభారతి సభ్యులు పల్లెర్ల సింధు, బాల కావ్య సంతోష్ ఆచార్య బృందం సౌజన్య, మౌనిక,మమత, మాలతి,శ్రీవిద్య, లావణ్య, శ్రీ సాయి కుమార్, హరీష్ తోపాటు జిల్లా కార్యకారిణి మరియు ప్రబంధకారిణి ఉపాధ్యక్షులు సూరం లక్ష్మీనారాయణ పాఠశాల కార్యదర్శి కొడిప్యాక విద్యాసాగర్ పూర్వ విద్యార్థి పరిషత్ విభాగ్ కార్యదర్శి బాల సంతోష్ ప్రముఖ వ్యాపారవేత్త దత్తాత్రేయ ట్రేడర్స్ శ్రీనివాస్ విభాగ్ అకాడమిక్ ఇంచార్జి పూదరి సత్యనారాయణ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పాఠశాల ప్రధానాచార్య లు ఇంగు భాగ్యలక్ష్మి తెలియజేశారు.

# గాయత్రి విద్యానికేతన్ లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్)ఆగస్టు 26: పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ఈ రోజు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు చిన్ని కృష్ణుడు గోపికల వేషధారణలో అందంగా ముస్తాబై వచ్చి అందరినీ అలరించారు అనంతరం పలు శ్రీ కృష్ణుని భక్తి గీతాలపై పలువురు చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి ఈ పండగ విశిష్టతను గూర్చి పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థినులు పూరెళ్ళ హన్విత మరియు చంద్రకారి లయవర్ధిని లు ఇచ్చిన ఉపన్యాసాలు పండగ గొప్పదాన్ని అందరికీ తెలిపాయి ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ ద్వాపర యుగంలో శ్రీముఖ నామ సంవత్సరం శ్రావణం మాసంలో బహుళ అష్టమి నాడు అర్ధరాత్రి రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణుడు జన్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి దేవకీ వసుదేవులకు అష్టమ (8వ) సంతానంగా శ్రీకృష్ణుడు జన్మించాడు కృష్ణావతారాన్ని శ్రీమహావిష్ణువు ఎనిమిదో అవతారంగా పురాణాల్లో చెప్పుకుంటారు శ్రీమహావిష్ణువు అవతారాల్లో శ్రీకృష్ణావతారం విశిష్టమైనది అందుకే కృష్ణ పరమాత్మ ఆవిర్భవించిన దివ్య తిథినే 'కృష్ణాష్టమిగా జరుపుకుంటారని అన్నారు కృష్ణాష్టమి నాడు కేవలం భగవానుని పూజించడమే కాదు అయనలోని కొన్ని మంచి లక్షణాలని అలవర్చుకోవాలి ప్రతి విషయంలోనూ స్వార్థం ఈర్ష్య అసూయలను కొంతైనా విడనాడి మానవజన్మకు సార్థకతని ఏర్పరచుకోవాలి శ్రీకృష్ణుడు తన లీలల ద్వారా భక్తులకు జ్ఞానోపదేశం చేశాడు ఆయన చేసిన అన్ని పనులలోను అర్థం పరమార్థం కనిపిస్తాయి ధర్మ పరిరక్షణలో రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించాడు అనీ తెలిపారు అనంతరం ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం చిన్నారులు కేరింతల మధ్య ఆహ్లాదభరితంగా సాగింది ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ దంపతులు పాల్గొని పిల్లల్ని ప్రోత్సహిస్తూ ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని తిలకించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ ఉపాధ్యాయ బృందం పోషకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పవిత్ర యజ్ఞం వలే బిజెపి సభ్యత్వ నమోదు చేపట్టాలి

## సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే హరీష్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్)ఆగస్టు 26: నియోజకవర్గంలోని ప్రతీ బూతులో 2వందల సభ్యత్వాలు చేయించేలా బిజెపి శ్రేణులు పని చేయాలని భారతీయ జనతా పార్టీ సిర్పూర్ ఎమ్మెల్యే సభ్యత్వ నమోదు వర్క్ షాప్ జిల్లా ఇంచార్జీ పాల్వాయి హరీష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు సోమవారం నందన గార్డ్సులో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విచ్చేసిన హరీష్ మాట్లాడుతూ ఒక పవిత్ర యజ్ఞం వలే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు బిజెపి ఒక విభిన్నమైన అలోచన విధానం ప్రత్యేకమైన సిద్ధాంతం కలిగిన పార్టీయని ఇందులో పనిచేసే కార్యకర్తలు దేశహితం ధర్మహితం మాత్రమే చూస్తారని అలాంటి కార్యకర్తలు కేవలం బిజెపిలోనే కనిపిస్తారన్నారు ప్రపంచంలో అత్యంత క్రమశిక్షణ గల పార్టీగా గుర్తింపు పొందిన బిజెపిలోకి కొత్తవారిని చేర్పించాలని వారందరికీ సభ్యత్వం కల్పించాలని కోరారు జిల్లాలో 50వేల సభ్యత్వాలు అందుకోవాలన్న హరీష్ అందుకోసం సమయం కేటాయించాలని మార్గ నిర్దేశనమ చేశారు త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలాని సూచించారు ఈ సమావేశంలో నాయకులు కందుల సంధ్యారాణి మేరుగు హన్మంతు గౌడ్ శిలారపు పర్వతాలు క్యాతం వెంకటరమణ పోల్సాని సంపత్ రావు ఒల్లాల తిరుపతి తంగెడ రాజేశ్వర్ రావు కావేటి రాజగోపాల్ సోమారపు లావణ్య దాడి సంతోష్, ఉప్పు కిరణ్ శిలివేరు సంపత్ సోడాబాబు ఈర్ల శంకర్ మల్లారపు అరుణ్ వేల్పుల రమేష్, మోర మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉలువలతో శ్రీకృష్ణున్ని రూపొందించిన రామకోటి రామరాజు

## ఈ సృష్టిలో భవంతునికి సేవకు మించిన భాగ్యం మరొకటిలేదు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్ ): కృష్ణాష్టమి పురస్కరించుకొని వినూతనంగా నల్లనయ్య శ్రీకృష్ణునికి నల్లని ఉలువలను ఉపయోగించి అత్య అద్భుతంగా రూపొందించి సోమవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకృష్ణుడు బోధించిన భగవత్ గీత ప్రతి ఒక్కరు చదవాలన్నారు. మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలు, హిందూ ధర్మాన్ని మర్చిపోవొద్దు అన్నారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జుణుడికి ఉపదేశించిన ప్రతి శ్లోకం సకల మానవాళికి ఉపయోగపడే జీవిత పాఠం అన్నారు.

## శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



పాపన్నపేట, ఆగస్టు 26, (శుభోదయం న్యూస్) : విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయవలసిన అవసరం ఉందని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అన్నారు.సోమవారం మండల కేంద్రమైన పాపన్నపేట లోని శ్రీవిద్య పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అటహాసంగా నిర్వహించారు.శ్రీ కృష్ణ,గోపికల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు.కృష్ణుని పాటలపై డాన్సులు చేస్తూ సందడి చేశారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమంలో విద్యార్థులు పోటీపడుతూ ఉట్టి కొట్టారు.పాఠశాల కరస్పాండెంట్ నిటలాక్షప్ప,సుమన్,ఉపాధ్యాయులు అనురాధ, దుర్గా, ప్రియాంక, మంజుల, జ్యోతి ప్రధాన్.విలాస్,షీలా,స్రవంతి,నిర్మల, వనజ, సునీత, శ్వేత,రేణుక,పల్లవి,విజయ. దుర్గేశ్వరి,వసంత,ఇందిరా,వసుంధర,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిజాలను వెలికితీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



ఖమ్మం జిల్లా ప్రతినిధి, పాల్వంచ(శుభోదయం న్యూస్) ఆగస్టు 26: జర్నలిస్టులు నిజాలను వెలికి తీయడంలో కీలకపాత్ర పోషిస్తారని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో జెన్ కో కేటాయించిన స్థలంలో శ్యామల గోపాలన్ ఫౌండేషన్ ఛైర్మన్ సురేష్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ ను మంత్రి పొంగులేటి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభు త్వానికి వ్యతిరేకంగా వార్తల రాసిన జర్నలిస్టులపై కేసులు పెట్టిన చరిత్ర ఉందని, తమ ప్రభుత్వంలో విలేకరులు స్వేచ్ఛగా వార్తలు రాసుకునే వీలుందన్నారు. ఆ ట్యూబులు ఈ ట్యూబులు పేరిట తమ ప్రభుత్వంపై బురద చల్లేవారు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తప్పులు ప్రభుత్వం చేసిన ప్రతిపక్షం చేసిన విలేకరులు ధైర్యంగా వార్తలు రాసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైయస్ హయాంలో హైదరాబాదులో 72 ఎకరాల భూమిలో 1050 మంది విలేకరులకు ఇంటి పట్టాలు ఇచ్చిన గత ప్రభుత్వంలో కోర్టులో విలేకరులకు స్థలాలు ఇచ్చే విధంగా తీర్పు వచ్చినా ప్రభుత్వం ఆ పని చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో త్వరలోనే జవహర్ సొసైటీకి ఈ స్థలాలను భారీ బహిరంగ సభ నిర్వహించి వారి సమక్షంలో అందజేస్తామన్నారు. కొన్ని పింక్ పేపర్లు తమపై వ్యతిరేకంగా వార్తలు రాసిన పట్టించుకోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిదేనన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాటలు చెప్పిందని తమ ప్రభుత్వం చేతల ద్వారా చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కే టి పి ఎస్ ట్రైనింగ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస బాబు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరా వు, ఏపీఆర్ఓ అస్గర్ హుస్సేన్ ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ప్రెస్ క్లబ్ నిర్మాణదాత నల్ల సురేష్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి షేక్ సుభాని, గౌరవాధ్యక్షులు సంజీవ్ కుమార్, సలహాదారులు చంద్ర నరసింహారావు, కోశాధికారి రజాక్, ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, ఏ. అబ్బురామ్, ఆర్ కృష్ణమూర్తి, జైనుల్లాబద్దీన్, జగదీష్, వాజిద్, వై. శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, ఉదయ్ కుమార్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర కామేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, దేవి ప్రసన్న, నాగా సీతారాములు, సిపిఎం, సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు దొడ్డా రవికుమార్, సాయిబాబు, వీసంశెట్టి పూర్ణ, మాస్ లైన్ నాయకులు నిమ్మల రాంబాబు, ఐ ఎన్ టీ యు సి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఏ జలీల్, 1535 జాతీయ అధ్యక్షులు ఎంఏ వజీర్, టిఆర్వికేఎస్ రాష్ట్ర కార్యదర్శి చారుగుండ్ల రమేష్, 327 రాష్ట్ర కార్యదర్శి ఎంఏ మజీద్, 1104 రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, కోటే శ్వరరావు, సిఐటియు రాష్ట్ర నా యకులు అంకిరెడ్డి నరసిం హారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో సత్కరించి, మెమొంటోలను అందజేశారు.

# పలు కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ



కొత్తగూడెం/ఖమ్మం : (శుభోదయం న్యూస్) : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి మేదరబస్తీలో కౌన్సిలర్ పూర్ణ తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని , ఖమ్మం జిల్లాలోని ఖమ్మం నగరం అల్లీపురం కొత్తగూడెం ప్రాంతానికి చెందిన శీతల రామసంగం తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని, సహకారనగర్ లో కిలారు రామకృష్ణ తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మలకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. ఇంకా పలువురు మృతుల కుటుంబాలను కూడా మంత్రి పొంగులేటి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెనిగళ్ళ నాగేశ్వరరావుని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## న్యూ అగ్రజా టౌన్సిప్ లో వనమహొత్సవ కార్యక్రమం నిర్వహణ..



ఆదిలాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్):ఈ రోజు ఆదిలాబాద్ పట్టణం లోని న్యూ అగ్రజా టౌన్షిప్ లో వనమహొత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. మొక్కలు నాటడం అందరి బాధ్యత అని న్యూ ఆగ్రజా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంబ్లే విజయ్ కుమార్ తెలిప్యారు. ఈ కార్యక్రమం లో న్యూ ఆగ్రజా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జలందర్ రెడ్డి, కొసధికారి రావుత్ రవీందర్, సభ్యులు మారుతీ, సుకుమార్, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్





మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్) : జిల్లా బిజెపి కార్యాలయంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదిలాబాద్ శాసన సభ్యులు, బీజేపీ శాసన సభ పక్ష ఉపనేత పాయల్ శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని త్వరలో జరగబోయే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పై జిల్లా మరియు మండల స్థాయి నాయకులకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ప్రతి గ్రామం మరియు వార్డులో ఇంటి ఇంటికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

## నిరుపయోగంగా మారిన రోడ్డు, ప్రజాధనం వృధా



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : పామూరు పట్టణంలోని సి ఎస్ పురం రోడ్డు నుంచి పాత చెరువుకు ముందు పంచాయతీ నిధులతో వేసిన సిమెంట్ రోడ్డు నిరుపయోగంగా మారింది. కనీసం ద్విచక్ర వాహనాలు పోవడానికి కూడా వీలు లేకుండా చిల్లచెట్లతో నిండి చిన్నపాటి అడవిని తలపిస్తూ ఉన్నది. సి ఎస్ పురం రోడ్డు (క్రాస్) నుంచి మొదలైన రోడ్డు స్లోప్ లేనందున వాహనాలు ఎక్కుటకు దిగుటకు సౌకర్యం లేకపోవడంతో వాహనదారులు ఆ రోడ్డులో ప్రయాణించుటకు సుముఖత చూపనందున ఆ రోడ్డు నిరుపయోగంగా మారింది అని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చిల్లచెట్లను తొలగించి రోడ్డును ఉపయోగకరంగా మారిస్తే ట్రాఫిక్ సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందని స్థానికులు తెలిపారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో

## సి.ఏం. ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



రామగుండం ఆగస్టు26(శుభోదయం న్యూస్): సోమవారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సి.ఏం. ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నియోజకవర్గంలోని ప్రజలకు ఏ ఆపద వచ్చిన నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ రామగుండం మరియు అంతర్గాం మండలం పాలకుర్తి మండలం సంబంధించిన అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థిక సహాయం కింద సి.ఏం సహాయక నిధి చెక్కులను రూ 61, 70000(అరవై ఒక్క లక్ష డెబ్బై వెలు) విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేసిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు రామగుండం 108 లబ్ధిదారులు , పాలకుర్తి మండలం 32 లబ్దిదారులు, అంతర్గాం మండలం 30 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల కన్నా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందు ఉండే దిశలో వెళ్తున్నారు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంరామగుండం నియోజకవర్గం జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పేదవారికి అందులో చూడాలి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో అక్రమ కట్టడాలను కూల్చివేయడం పట్ల సుతారీ లక్ష్మన్ బాబు స్థానికంగా హర్షద్వనాలు..



రామగుండం, ఆగస్టు26(శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన సంక్షేమ కార్యక్రమాలు అమలు వల్ల తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకు బల పడుతుంది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్ర మంత్రి వర్గం సమర్ధ వంతంగా పని చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు హైదరాబాద్ నగరంలో చెరువులు నాలాలు ఆక్రమించి అక్రమ కట్టడాలు కట్టిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఇట్టి భవనాలను కూల్చి వేసి అధికారం డబ్బు బలం తో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని సిఎం రేవంత్ రెడ్డి గారి చర్యలను ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారీ లక్ష్మన్ బాబు అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధంగా చెరువులు సురక్షితముగా ఉన్నాయా లేదా ఆక్రమణలకు గురి అయ్యాయా ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి చెరువుల రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కు విన్నపం చేస్తున్నాము ఇది ప్రజల విజ్ఞప్తి అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సూతారి లక్ష్మన్ బాబు పేర్కొన్నారు ఒక వైపు రైతులకు రెండు లక్షల రుణ మాఫీ సమర్థ వంతంగా అమలు చేయడం తోరైతుల్లో సంతోషాలు వెల్లి విరుస్తున్నాయి ఇలాంటి సందర్భంలో కాంగ్రెస్ పార్టీ కి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతి పక్ష నాయకులు రాష్ట్ర ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని ఇప్పటికైనా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి అసత్య ఆరోపణలు మానుకోవాలి అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు అన్నారు.

# కృష్ణవేణి వికాస్ కళాశాలలో కృష్ణాష్టమి వేడుకలు

## ఉట్టి కొట్టిన చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల



రామగుండం, ఆగస్టు26, (శుభోదయం న్యూస్) : గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్ ఉట్టి కొట్టి వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... కృష్ణాష్టమి యొక్క విశిష్టతను, కృష్ణుని జన్మ వృత్తాంతం, బాల్యం నుంచి కంస వధ తదితర



అంశాలను ఆయన వివరించారు. అలాగే మోక్షం, యోగం, జ్ఞానం, భక్తి వంటి పవిత్రమైన అంశాలతో మనకు కష్ణ గీత ద్వారా అందించిన భగవద్గీత ఆదర్శంగా నిలిచిందన్నారు. తర్వాత విద్యార్థిని విద్యార్థులు అందరూ కృష్ణుడి పాటలకు నృత్యాలు చేస్తూ ఉట్టికొట్టే కార్యక్రమంలో సరదా.. సరదాగా పాల్గొన్నారు. వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



మైలవరం రిపోర్టర్: (శుభోదయం న్యూస్) : జి.కొండూరు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన నిమ్మగడ్డ అనిల్ కుమార్ సోదరులు జాన్ రాజు , జ్యోతిక గార్ల వివాహ మహోత్సవం సోమవారం జరిగింది. వీరి వివాహ మహోత్సవం మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లటూరు గ్రామంలోని వారి నివాసానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని దేవాలయానికి శంకుస్థాపన చేసిన బోండా ఉమా



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : 63వ డివిజన్ రాజీవ్ నగర్ సెంటర్ నందు శ్రీకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు,చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది.ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు, ఇటువంటి మహోన్నతమైన రోజున రాజీవ్ నగర్ లో శ్రీకృష్ణ భక్తుల కోసం ఆలయ నిర్మాణ పనులకు , స్వామివారి విగ్రహ ప్రతిస్థాపనకు అంకురార్పణ తన చేతుల మీదగా జరగడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. వచ్చే ఏడాది శ్రీకృష్ణాష్టమి వేడుకలనాటికి ఆలయ నిర్మాణం త్వరితగతిన జరిగేలా తన వంతు చర్యలు తీసుకుంటామని చెప్పారు, ఆలయ కమిటీ కన్వీనర్ వట్టి వెంకటేశ్వరరావు నేతృత్వంలో కమిటీ పెద్దలంతా సమిష్టిగా పనిచేసే త్వరితగతిన ఆలయ నిర్మాణం జరిగేలా కృషి చేయాలన్నారు, ఆలయ నిర్మాణం జరిగిన నాటినుండి స్వామివారికి ధూప దీప నైవేద్యాలు క్రమం తప్పకుండా జరిగేలా చూస్తామన్నా:, ఇంచార్జ్ బత్తుల కొండ, అధ్యక్షుడు లబ్బ వైకుంఠం, ప్రధాన కార్యదర్శి కోలా శ్రీనివాసరావు,62వ్ డివిజన్ ఇంచార్జ్ పైడి శీను,మోతుకూరి కాసిం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రతిభ పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు



అమరావతి, (శుభోదయం న్యూస్): సెప్టెంబర్ 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సదరన్ ప్రైవేటు లెక్చరర్ టేచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభ పురస్కార అవార్డులను ఎమ్మెల్సీ లక్ష్మణా రావు చేతులు మీదుగా అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి అవార్డు గ్రహీతలు సాంఘిక శాస్త్ర ఉపాధ్యక్షుడు కె.రాము,టి.సత్య నారాయణ తెలుగు,ఎమ్.లక్ష్మీనారాయణ తెలుగు,హాజరై అవార్డు అందుకోవడం జరిగినది.జాతీయ ప్రతిభ పురస్కార అవార్డు గ్రహీతలు కు ఉపాధ్యాయులు, మిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు అందరు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న బిజేపి రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి



గోదావరి (శుభోదయం న్యూస్) : కృష్ణాష్టమి పండుగను పురస్కరించుకుని సోమవారం కృష్ణానగర్ మాతృమందిర్ మరియు సరస్వతి శిశుమందిరం లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రాంగణంలో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు.ఈ కార్యక్రమానికి రామగుండం బిజేపి నాయకులు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు... శ్రీకృష్ణుని లీలలకు సంబంధించిన పలు రకాల పాటలు, పద్యాలు చిన్నారులు పాడారు. విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో కందుల సంధ్యారాణి ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....కృష్ణాష్టమి వేడుక చాలా విశిష్టమైన చరిత్ర గలదని శ్రీకృష్ణుని తల్లి ప్రేమకు నిర్వచనం గా ప్రేమ ఆప్యాయతకు ప్రతిబింబమని అన్నారు. శ్రీకృష్ణుని చిలిపి చేష్టలు ఆలోచింపజేస్తాయని ఆనందాన్ని వెదజల్లుతాయని శ్రీకృష్ణ జన్మ వృత్తాంతం చాలా కీలకమైన ఘట్టమని వివరించారు. ధర్మ పోరాటానికి శ్రీకృష్ణుడు చేసిన కృషి నేటికీ నిదర్శనం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటుగా విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శ్రీ మురళి కృష్ణ ఆలయం లో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మనాలి ఠాకూర్



గోదావరి (శుభోదయం న్యూస్) : శ్రీ కృష్ణ జన్మాష్టమి ని పురస్కరించుకొని స్థానిక గోదావరిఖని మార్కండేయాకాలనీ లోని శ్రీ మురళి కృష్ణ ఆలయం లో జరిగిన శ్రీ కృష్ణ జన్మాష్టమి కార్యక్రమం లో పాల్గొని ప్రతేక పూజల్లో పాల్గొనడం జరిగింది.అనంతరం స్వామి వారి పల్లకి సేవలో పాల్గొని స్వామీవారి పల్లకి మోయడం జరిగింది. అనంతరం జరిగిన ఉట్టి కార్యక్రమం లో పాల్గొని ఉట్టి కొట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనంతరం మనాలి ఠాకూర్ మాట్లాడుతూ శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు ఈ ఆలయానికి యే అవసరం ఉన్న శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ద్రుష్టికు తీసుకు రావాలని ఈ ఆలయ సేవలో తాము యల్లపుడు ఉంటామని చెప్పడం జరిగింది.

# మిత్రులతో కలిసిన పాల్యం సుధాకర్



తనకల్లు (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం ఎగుబత్తిన వారి పల్లికి చెందిన మనోహర చనిపోయిన విషయం తెలుసుకొని బెంగళూరు నుండి వచ్చిన పాలెం సుధాకర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అంత్యక్రియలకు తన వంతు సహాయంగా పదివేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనోహర్ నా చిన్ననాటి స్నేహితుడని, మృదు స్వభావి, అయినా మనోహర్ చనిపోవడం నా మనసును కలిచి వేసిందని, వారి పిల్లలను చదివించే బాధ్యత నాది అని ఆయన అన్నారు ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులైనవేణు, మురళి,ఖాదర్ బాషా, జీవి రమణ షాహీర్ బాబా ఖాన్ నారాయణ,రమణ సమీవుల్లా గంగన్న దొడ్డప్ప రవి, భాస్కర,లను పాళ్యం సుధాకర్ కలిశారు.

# విజయవాడ నగరంలో మదర్ సర్వీస్ సొసైటీ రెండవ వార్షికోత్సవం




బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) ఆగస్టు 26: కవిత సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గుదే రాజారావుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు 2024 ప్రముఖుల సమక్షంలో అవార్డు ప్రధానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గుదే రాజారావు మాట్లాడుతూ మదర్ సర్వీస్ సొసైటీ వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూఈ అవార్డు నాకు మరింత సోషల్ సర్వీస్ చేయడానికి స్ఫూర్తినిస్తుందని తెలియజేశారు.

## ఒంగోలు భాగ్యనగర్ లోని బదిరుల పాఠశాలలో సేవా కార్యక్రమం



ఒంగోలు, (శుభోదయం న్యూస్) : దోస్తీ ఫౌండేషన్ అధినేత ఎస్ఎంఎస్ ఫ్రూట్స్ నిర్వాహకులు షేక్ మహబూబ్ మనవరాలు మెహ్నూర్ ఆఫ్రిన్ పుట్టినరోజు సందర్భంగా ఒంగోలు భాగ్యనగర్ లోని బదిరుల పాఠశాలలో వందమందికి పైగా విద్యార్థిని విద్యార్థులకు పండ్లు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ హంగులు ఆర్భాటాలకు పోకుండా నిరుపేదలకు సహాయం చేయటం వలన ఎంతో ఆనందం ఉంటుందని అన్నారు ప్రతి ఒక్కరు ఆర్భాటాలకు పోకుండా ఇలాంటి కార్యక్రమాలు చేస్తే వాళ్లకి ఎంతో సహాయపడిన వాళ్ళమవుతామని అన్నారు అంతేకాక ప్రతినెల బదిరుల పాఠశాలకి పండ్లు స్నాక్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ టి వెంకటేశ్వర్లు టీచర్ జి వెంకటలక్ష్మి నత్తల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత నివ్వాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. భవానిపురం 43 వ డివిజన్ రోజ్ గార్డెన్ పార్క్ లో ఏర్పాటు చేసిన స్కేటింగ్ రింక్ ను ఆదివారం ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ రోజ్ గార్డెన్ పార్కులో తన చేతుల మీదుగా స్కేటింగ్ రింక్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు 73 లక్షల వ్యయంతో 150 మీటర్ల స్కేటింగ్ రింక్ ను క్రీడాకారుల సౌకర్యార్థం నిర్మాణం జరిగిందన్నారు.శిక్షణ పొందిన కోచ్ ల పర్యవేక్షణలో బాల బాలికలకు స్కేటింగ్ లో శిక్షణ ఇస్తారని స్థానిక క్రీడాకారులు స్కేటింగ్ రింక్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో క్రీడా వ్యవస్థను బలోపేతం చేసి క్రీడాకారులను తయారు చేస్తామన్నారు. పెద మధ్యతరగతి క్రీడాకారుల సాధనకు ప్రభుత్వ స్థలాలను పరిశీలించి ఇండోర్ స్టేడియాల నిర్మాణాలను చేపట్టి క్రీడా వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. అనంతరం 2023 చైనాలో నిర్వహించిన ఏషియన్ గేమ్స్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన కైవల్య, చైత్ర దీపిక, లను అభినందించారు. అనంతరం హెచ్ బి కాలనీ అబ్దుల్ కలాం పార్క్ లో ఏర్పాటుచేసిన క్రికెట్ నెట్ ప్రాక్టీస్ పిచ్ ను ఎమ్మెల్యే సుజనా ప్రారంభించారు. క్రీడాకారులు సమయాన్ని వృధా చేయకుండా చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా జాతీయస్థాయిలో పతకాలను సాధిస్తారన్నారు.కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, రోలర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ కృష్ణా డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ దాసరి శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిస్టిక్ కోచ్ సత్యం, షేక్ ఖాదర్ బాషా, బబ్లు, నాయకులు అడ్డూరి శ్రీరామ్, పైలా సోమినాయుడు, యేదుపాటిరామయ్య, ముదిరాజ్ శివాజీ, తిరుపతి సురేష్, విశ్వేశ్వరరావు, కొనికి కొండయ్య, కోటేశ్వరరావు, ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఫార్మా సిటీ ప్రమాదాలన్నీ యాజమాన్యం హత్యలే

## ప్రమాదానికి కారణమైన యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలి : సిఐటియు



విశాఖ ఉమ్మడి జిల్లా,( శుభోదయం న్యూస్ ):అనకాపల్లి జిల్లా పరవాడ మండలం జోహార్ లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో జరుగుతున్న వరుస ప్రమాదాలన్నీ యాజమాన్యం యొక్క హత్యలే అని సిఐటియు విశాఖజిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ విమర్శించారు. 22-8-2024న రాత్రి పరవాడ ఎస్ఇజెడ్‌లోని సినర్జిన్ కంపెనీలో రియాక్టర్ పేలి 4గురు కార్మికులు 60%పైబడి తీవ్రగాయాలతో ఇండస్ హాస్పటల్‌లో చేరారు. వీరిలో ముగ్గురు జారా?ండ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా విజయనగరానికి చెందిన సూర్యనారాయణ అనే కార్మికుడు కూడా వున్నారు. వీరిలో ఇప్పటికీ జారా?ండ్ చెందిన కార్మికుడు చనిపోగా సూర్యనారాయణ ఈ రోజు ఉదయం ప్రాణాలు కొల్పోయారు. సూర్యనారాయణకు భార్య సునీత, ఇద్దరు చిన్న పిల్లలు వున్నారు. ఎషాన్షియా ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు చెల్లించిన విధంగానే వీరికి కూడా కోటి రూ?లు నష్టపరిహారం చెల్లించాలని బాధిత కుటుంబాలకు అన్ని విధాల ఆదుకోవాలని మరియు ప్రధానమంత్రి ప్రకటించిన 2లక్షల రూ?లు, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రకటించిన 5లక్షల రూ?లు చెల్లించాలని కోరుతూ సిఐటియు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు, ఫార్మా సిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణలు మాట్లాడుతూ ఫార్మా సిటీలో ప్రమాదాలు నిత్యకృత్యమైన్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం,భద్రత చర్యలు చేపట్టకపోవడం వలనే ఈ ప్రమాదాలు తరుచూ సంభవిస్తున్నాయన్నారు. సెఫ్టీ ఆడిట్ నిర్వహించకపోవడం ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్షన్స్ చేయకపోవడం ఫైర్, పొల్యూషన్ తనిఖీలు లేకపోవడం వలన ఈ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జివో నెం.64ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. బాధిత కుటుంబాలకు కోటి రూ?లు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ప్రమాదం జరిగినప్పుడు హడవిడిగా ప్రకటనలు చేసి నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటుంది. కానీ తరువాత ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టడం లేదు. భద్రత చర్యలను అమలు చేయని యాజమాన్యాన్ని ఏ విధంగాను శిక్షించటం లేదు. దానితో భద్రతపై యాజమాన్యాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రమాదం జరిగిన కంపెనీల యాజమాన్యాన్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. పరవాడ అచ్చుతపురం, రాంబిల్లి ప్రాంతాల్లో విస్తరంగా ఫార్మా సిటీ కంపెనీలు వున్నా ఒక్క సూపర్ స్పెషాలిట లేకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే ఆ ప్రాంతంలో బర్నస్‌తో కూడిన సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మించాలన్నారు. ఆందోళనకు స్పందించి యాజమాన్యం, అధికారులు వెంటనే కోటి రూ?ల చెక్కును వారి భార్య పేరు మీద ఇవ్వడం జరిగింది. మరియు దాహనసంస్కరణలకు 20వేల రూ?లు సూర్యనారాయణ పార్థివదేహాన్ని విజయనగరం జిల్లా వారి స్వగ్రామానికి తరలించేందుకు అంబులెన్స్‌ను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు సిఐటియు జిల్లా నాయకులు ఎం.సుబ్బారావు, కె.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఆర్.కె.ఎస్.వి. కుమార్ ప్రధాన కార్యదర్శి సిఐటియు విశాఖ జిల్లా.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

## - ఎస్ ఎస్ బి ఎం మహాసేన

## - పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొమ్మ గల్ల బాబు




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్)ఆగస్టు :26 పెద్దపల్లి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల వారిని కులాలను విడదీయొద్దని అంటూ సోమవారం రోజున ఎస్ ఎస్ బి ఎం మహాసేన జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ పిలుపుమేరకు సెప్టెంబర్ 27 తారీకు నా చలో ఢిల్లీ కార్యక్రమం ను విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొమ్మ గల్ల బాబు కరపత్రం మరియు పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగినది వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే కుల గన నాను చేపట్టాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహాసేన ఆధ్వర్యంలో కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 27 తారీకు శుక్రవారం రోజున ఢిల్లీలో జంతర్ మంతర్ వేదికగా మహాధర్నా కార్యక్రమం ను విజయవంతం చేయుటకు అందరూ అధిక సంఖ్యలో కదలి రావాలని వారు అన్నారు అనంతరం కొమ్మ గల్ల బాబు (పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు) జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొమ్మ గల్ల బాబు సుల్తానాబాద్ మండల్ అధ్యక్షులు కలువల జగన్ నీ ట్టూరి ప్రవీణ్ తాళ్లపల్లి మల్లేష్ నిట్టూరి ఓదెలు చిలుముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



నల్లచెరువు (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని గీతా మందిరంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాన్ని సాంప్రదాయక కళారీతిలో అలంకరించి స్వామివారిని ప్రత్యేక అలంకరణగా తీర్చిదిద్ది భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభిషేకాలు,అర్చనలు, మంగళహారతులు ఇచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కృష్ణాష్టమి సందర్భంగా భక్తులు తమ పిల్లలకు కృష్ణ గోపికల వేషాధారణలు వేయించారు.ఈ వేషధారణలు భక్తులకు అలంకరణగా నిలిచాయి. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక భజన



బృందాలతో భజన కార్యక్రమాలు నిర్వహించారు.స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు శ్రీకృష్ణుడి భగవద్గీత ఉపనిషత్తులను ఆలపించారు. సృష్టిలో అన్ని ప్రశ్నలకు సమాధానం భగవద్గీతనని తెలిపారు.అనంతరం స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ముగ్గురికి గాయాలు.. గాయపడిన వారిని పోలీస్ వాహనంలో తరలింపు..



అడ్డగూడూరు ( శుభోదయం న్యూస్) : తొర్రూర్ వలిగొండ జాతీయ రహదారి బొడ్డుగూడెం స్టేజి సమీపంలో సోమవారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో గాయపడిన ఇద్దరు వ్యక్తులను పోలీసు వాహనంలో తరలించి మానవత్వం చాటుకున్నా అడ్డగూడూరు పోలీసులు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన గుండ తరుణ్ తిరుమలగిరి నుండి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. అలాగే తొర్రూర్ మండలంలోని చికాటాయపాలెంకు చెందిన మంగళపల్లి మల్సూర్, వేల్పుకొండ మహేందర్, పోచంపల్లి వెళ్లి తిరిగి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. రెండు ద్విచక్ర వాహనాలు బొడ్డుగూడెం స్టేజి వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో స్థానికులు పోలీసులకు, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అంబులెన్స్ ఆలస్యం కావడంతో గాయపడిన మాల్సూర్, మహేందర్ పోలీసులు పెట్రోలింగ్ వాహనంలో చాడ వరకు తీసుకువెళ్ళారు. అక్కడకు 108 అంబులెన్స్ రావడంతో అందులో భువనగిరి ప్రభుత్వ అసుపత్రికి తరలించారు.

# గోదావరిఖని యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



గోదావరిఖ (శుభోదయం న్యూస్) : గోదావరిఖని యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాజన్మష్టామి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ దంపతులు. ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నామని తెలిపారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు. కార్యక్రమంలో యాదవ సంఘం కమిటీ సభ్యులు, యాదవులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలెంల రాజు మల్లేష్ మనోజల తనయుల నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి 9 స్టార్ సభ్యులు....



అడ్డగూడూర్, ( శుభోదయం న్యూస్): అడ్డగూడూర్ మండల కేంద్రానికి చెందిన బాలెంల రాజు మల్లేష్,మనోజల కుమారులు అయిన బాలెంల అన్షు పతంజల్,బాలెంల అద్విక్ పతంజల్ ల నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన 9 స్టార్ సభ్యులు యూత్ సభ్యులు బిఆర్ఎస్ మండల నాయకులు.....యంఎచ్ డి రాష్ట్ర అధ్యక్షులు,9 స్టార్ సభ్యులు,కొంగరి శంకర్,యంయస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,9 స్టార్ సభ్యులు వరిగడ్డి చందు,బిఆర్ఎస్ మండల నాయకులు,9 స్టార్ సభ్యులు పరమేష్ గూడెపు,బాలెంల బాబు మహాజన్, ఆసర్ల మహేందర్, కాంగ్రెస్ మండల నాయకులు 9 స్టార్ సభ్యులు గూడెపు నాగరాజు, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి,బిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు గూడెపు నరేష్, బిఆర్ఎస్ నాయకులు బాలెంల అయోధ్య,బాలెంల మల్లేష్, బోనాల మహేందర్, కాంగ్రెస్ నాయకులు బాలెంల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ కూడలిలో పొంచి ఉన్న ప్రమాదం నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తున్న అధికారులు మండిపడుతున్న మండల ప్రజలు



నల్లచెరువు ( శుభోదయం న్యూస్ ) మండల కేంద్రం స్థానిక బస్టాండ్ కూడలిలో ప్రమాదం పొంచి ఉంది.స్థానిక బస్టాండ్ కూడలిలో నడిరోడ్డులో మురికి నీటి కాలువపై వేసిన కల్వర్టు పాడైపోవడంతో పెద్ద గుంత ఏర్పడింది.సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి కావడంతో బస్టాండ్ కూడలిలో వాహనాలతో, జనాలతో బస్టాండ్ మొత్తం రద్దీగా ఏర్పడింది.ఈ సమయంలో ఆ గుంతలోకి సోమవారం సాయంత్రం రెండు ఆటోలు దిగబడి పోయాయి. వాటిని పైకి లాగడానికి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అంతేకాకుండా గత వారంరోజుల క్రితం ప్రయాణికులను ఎక్కించుకొని వెళుతుండగా ప్రమాదవశాత్తు ఆ గుంతలో ఆటో ఇరుక్కుపోయింది.ఉదయం,సాయంత్రం సమయంలో ఈ రోడ్డు గుండా విద్యార్థుల స్కూల్ బస్సులు,పాల వ్యాన్లు తదితర వాహనాలు నిత్యం వెళ్తూ ఉంటాయి.దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని మండల ప్రజలు భయభ్రాంతులు చెందుతున్నారు.అంతేకాకుండా దీని కారణంగా బాటసారులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది.మండల కేంద్రం బస్టాండ్ కూడలి కావడంతో నిత్యం వాహనాలు,జనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది.రాత్రి సమయాల్లో కొత్త వారు పొరపాటున అందులోకి వాహనాలు దింపేయడం వంటి ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులని మండల ప్రజలు వాపోతున్నారు.గతంలో కూడా దీని కారణంగా చిన్నచిన్న ప్రమాదాలు జరిగిన సంఘటనలు లేకపోలేదు.గతంలో అధికారులు దీనిని తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికీ అది మళ్లీ అలాగే పాడైపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని మండల ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఎన్నిసార్లు పత్రికల్లో ప్రచురించిన అధికారులు దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి దానిని బాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

# గంజాయి కేసులలో 11 మంది నిందితుల అరెస్ట్



స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర డి.జి.పి. శ్రీ ద్వారకాతిరుమలరావు ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు పటిష్టమైన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో బాగంగా ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ పర్యవేక్షణలో పోలీస్ కమీషనరేట్ పరిదిలో సిటి టాస్క్ ఫోర్సు మరియు లా %ఉ% ఆర్డర్ పోలీసులు గంజాయి రవాణా, విక్రయం, కొనుగోలు, సరఫరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం మరియు గతంలో పలు అక్రమ మాదకద్రవ్యాల కేసులలో అరెస్ట్ కాకుండా తప్పించుకుని తిరుగుతున్న వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. "యాంటి నార్కోటిక్ సెల్" ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు ఈ ప్రత్యేక బృందాలు గంజాయి విక్రయించే మరియు తరలించే వారిపై 35 కేసులు నమోదు చేసి 120 మందిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 239 కె.జి.ల గంజాయిని స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ క్రమంలో "యాంటి నార్కోటిక్ సెల్" మరియు లా%ఉ% ఆర్డర్ బృందాలకు రాబడిన పక్కా సమాచారం మేరకు నగరంలోని వివిధ ప్రదేశాలలో అనుమానంగా తిరుగుతున్న 11 మందిని అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు23.5 కేజీల గంజాయిని మరియు వారి వద్ద నుండి దొంగిలించబడిన రెండు మోటార్ సైకిల్లు మరియు దుస్తులు ను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

### కొత్త పేట పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం 370/2024 ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసులో



1. ఎన్. టి.ఆర్ జిల్లా కొత్తపేట చెందిన కొండ రమేష్ ఏ చిన్న చిచ్చా (25 సం.) 2. ఏలూరు జిల్లా నూజివీడు చెందిన గురవర్తి నాగరాజు(20 సం.)3.ఏలూరు జిల్లా నూజివీడు చెందిన షేక్ సిద్దిక్ హుస్సేన్ భాష (21 సం.)4. ఏలూరు జిల్లా చుడిమేల్ల గ్రామానికి చెందిన పసుపులేటి వెంకటేష్(24 సం.)5. ఎన్. టి.ఆర్ జిల్లా అజిత్ సింగ్ నగర్ కు చెందిన నేలటూరి ప్రవీణ్ (22 సం)మరియు ముగ్గురు మైనర్ బాలురు ఉన్నారు.పటమట పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం.659/2024 ఎన్ డి పి ఎస్ ఏ సి టీ కేసులో6.ఒడిస్స రాష్ట్రం కోరాపుట్ జిల్లా కు చెందిన సుమన్ బిసోయ్ (28 సం.)7.ఒడిస్స రాష్ట్రం కోరాపుట్ జిల్లా కు చెందిన సాగర్ జెనా (32 సం.)8.కృష్ణా జిల్లా, గంగూరు కు చెందిన పటాన్ జియా ఖాన్ (20 సం.)వీరందరూ వేరు వేరు మార్గాల ద్వారా గంజాయికి అలవాటు పడి, సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి వాటిని విజయవాడలోని పలు ప్రాంతాలలోని యువకులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు. వీరిలో ఐదుగురు వ్యక్తుల (సాగర్ జెనా, కొండారమేష్, గురవర్తి నాగరాజు, షేక్ సిద్దిక్, నేలటూరి ప్రవీణ్ ) పై గతంలో గంజాయి కేసులలో అరెస్ట్ కాబడి జైలుకు వెళ్లి వచ్చిన అనంతరం కూడా సులభంగా డబ్బులు సంపాదించాలానే ఉద్దేశంతో ఒరిస్సా ఏజెన్సీ గ్రామాలలోని కొందరు గిరిజనుల వద్ద నుండి గంజాయిని తక్కువ డబ్బులకు సేకరించి వాటిని అధిక డబ్బులకు విజయవాడ తదితర ప్రాంతాల వారికి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. వీరిలో కొందరు ( కొండారమేష్, గురవర్తి నాగరాజు, షేక్ సిద్దిక్,మరియు ఒక మైనర్ బాలుడు ) కలసి వీరవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ సైకిల్ దొంగతనం చేసిన కేసులోనూ, ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక డ్యూక్ బైక్ కొట్టి లాక్కున్న కేసు లోనూ, మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్లు దొంగిలించిన కేసు లోను, జగ్గయ్య పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకబట్టల షాప్ లో బట్టలు దొంగిలించిన కేసు లోను నేరం చేసినట్లు తెలిపినారు. ఆయొక్క నేరాలులో దొంగిలించిన రెండు మోటార్ సైకిల్ ను మరియు బట్టలును వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగినది. ప్రజలందరూ మీ పరిసర ప్రాంతాలలో ఏమైనా గంజాయి సాగు, మత్తుపదార్ధాలను రవాణా, విక్రయించడం మరియు సేవించడం వాటికి సంబంధించిన సమాచారాన్ని ఈ క్రింది తెలిపిన ప్రత్యేక నెంబర్ ల ద్వారా నార్కోటిక్ సెల్ పోలీస్ వారికి తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడును. నెంబర్: 9121162475

# ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరం ఏర్పాటు



తనకల్లు, (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం, మార్పురి వాండ్లపల్లి గ్రామం నందు సోమవారం ఉచిత గర్భ కోశ చికిత్సా శిబిరం ను జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ వారి ఉచిత మందుల సరఫరా తో ఏర్పాటు చేయడమైనది. 90% ఖచ్చితత్వంతో పేయి దూడల పుట్టుకను ఉద్దేశించి లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయు పథకం ప్రాచుర్యనిమిత్తం, ఆ పథకానికి మంచి పశువుల ఎన్నికకు, రైతుల అవగాహన కొరకు, గ్రామంలో అన్ని పశువులను పరీక్షించుట కొరకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరము ఏర్పాటు చేయడమైనది. 1350/- విలువ గల రెండు సూదులను, 850/- సబ్సిడీ పోగా 500/- మాత్రమే చెల్లిస్తే, మొత్తంగా పేయిదూడలను పొందే సూదులను ప్రభుత్వం వారు సరఫరా చేస్తున్నారని తెలిపారు. పైగా, రెండు సూదులు వేసినా కట్టకపోతే 500/- వాపస్ ఇవ్వడం, పొరపాటున కుర్ర దూడ పుడితే 250/- వాపస్ ఇవ్వడం,విదేశీ జాతులనే కాక స్వదేశీ జాతులైన గిర్, సాహివాల్, తార్పర్కార్ వంటి కావలసిన బ్రీడ్ లను ఎంపిక చేసుకొనే అవకాశం ఉండడం, పుట్టేది పేయిదూడ కనుక ఈనునప్పుడు ఆవుకు కష్టం లేకుండా ఈనడం, పుట్టే పేయిదూడ చూడి నిలిస్తే 20% అధిక పాలనిచే శక్తి కలిగి ఉండడం అనునవి ప్రత్యేక లాభదాయకమైన అంశమలని డి.ఎల్.డి.ఏ., అనంతపురం జిల్లా కార్యనిర్వహణాధికారి అయిన డాక్టర్ టి.వి.సుధాకర్ గారు తెలిపారు.జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఈ లింగ నిర్ధారిత వీర్యము అత్యధిక ప్రాచుర్యం పొందుతుందని, గ్రామములో అత్యధిక పాడి కొరకు పేయిదూడలు మాత్రమే పొందే ఆధునిక సాంకేతిక విప్లవముగా ఈ పథకం మారగలదని ఆశాభావం వ్యక్తపరిచారు.అదే గ్రామములో, పశువులలో చూడి నిర్ధారణ,తిరిగి ఎదకు వస్తూ కట్టకుండా నిలిచిపోయినవి, పూర్తిగా ఎదకు రానివి లాంటి సుమారు 31 పశువులకు గర్భకోశవ్యాధుల నిపుణుడు అయిన డాక్టర్ టి.వి. సుధాకర్ గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. నట్టల నివారణ మందులు 25 వాటికి తాపారు , సాధారణ కేసులు 10 చూసి వాటికి తగు వైద్యం మరియు సలహాలు, సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా, పాడి పశువులలో మంచి కట్టు శాతం రావటానికి ఆఖరు దశలో ఉన్నపుడు కృత్రిమ గర్భధారణ చేయిస్తే మాత్రమే చూడి నిలుస్తుందని తెలుసుకోవడం, షుమారు 11-15 ఎద లక్షణాలు ఉన్నప్పటికీ, 2,3 చూపినా ఆ పశువు ఎదలో ఉందని రైతు తెలుసుకోగలగడం, స్థానికంగా విరివిగా లభ్యమగుచున్న సుబాబుల్ ఆకు వాడకం, ఈనిన రెండు మూడు నెలల లోనే కృత్రిమ గర్భధారణ చేయించడం, "ఏడాదికో దూడ" లక్ష్యంగా ప్రత్యేక మైన మేపు, యాజమాన్యం పాటించడం, తద్వారా పశువు తన జీవితకాలం లో సాధ్యమైనన్ని ఎక్కువ ఈతలు ఈనడం వలన అధిక దూడలు, అధిక పాలదిగుబడి పొంది తద్వారా అధిక రాబడి పొందడం, ఎద సూది చేసిన తర్వాత 20 రోజుల పాటు బెల్లం నీళ్లు, టెంకాయ నీళ్లు లాంటివి త్రాగించడం, రోజుకి 100 గ్రాముల ఎముకల పొడి తినిపించడం, మునగాకు, కరివేపాకు మేపడం లాంటి చిన్న చిన్న చిట్కాలు పాటించడం లాంటి విషయాలు తెలుపుటకు రైతులకు ప్రత్యేక అవగాహనా సదస్సు పెట్టడమైనది. ముఖ్యముగా, స్థానికంగా ఉన్న ఆబోతులు లేదా గ్రామపరిసరాలలో తిరుగుతున్న నాటు ఆబోతులతో దాటించడము వలన తక్కువ ప్రత్యుత్పత్తి, పునరుత్పత్తి సామర్థ్యము, జన్యులోపములు గల దూడలు పుట్టడమే కాకుండా, గర్భము పుండుగా మారి కట్టు నిలవకపోవడం, చీము కారడం, నొప్పి కలగడం, మేపు తీసుకోలేక పాలు తగ్గడం వంటి నష్టాలు వివరించడమైనది. దానికి ప్రత్యామ్నాయమైన కృత్రిమ గర్భధారణ లాభాలను వివరిస్తూ, లింగనిర్ధారిత వీర్యము, పిండమార్పిడి వంటి నూతన సాంకేతిక ప్రత్యుత్పత్తి విధానాలు వివరించడమైనది. పశువులకు సరైన పోషణ కొరకు పచ్చి మేత, దాణాలతొ పాటు కొండ చిగిరాకు, మునగాకు, కరివేపాకు, మొలకెత్తిన పెసలు, ఉలవలు, సద్దలు, రాగులు మేపినట్లైతే హార్మోన్స్ లోపం మరియు పోషకార లోపాలు లేకుండా చేసి, పశువులను త్వరగా చూలు కట్టించ వచ్చునని తెలిపారు.గర్భకోశ వ్యాధులతో ఉన్నవాటిని, ఎద లక్షణాల పశువులను, చూడి పశువులను చూపించి తగు జాగ్రత్తలు, నివారణోపాయాలు సూచిస్తూ, డాక్టర్ టి.వి.సుధాకర్ గారు హాజరయిన రైతులకు, లకు, పశువైద్యులకు ప్రత్యేక శిక్షణ, మెలుకువలు తెలియచేసారు. కార్యక్రమం లో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్, జిల్లా పశుగణాభి.వృద్ధి సంస్థ, అనంతపురం వారు, మండల పశువైద్యాధికారి. హరినాథ్ రెడ్డి గారు, విజయ్ కుమార్ వెటర్నరీ అసిస్టెంట్ పాల్గొన్నారు.


# రెవెన్యూ లీలలతో కోట్లకు పడగలెత్తుతున్న అక్రమార్కులు....?

## ప్రభుత్వ భూమి, అగ్రిగోల్డ్ భూమి, పంట కాలువలు, ఏదైనా సై అంటున్న భూ బకాసురులు....?

## హక్కుదారులకు కుచ్చుటోపి, అక్రమార్కులకు బంగారు టోపీ...

## హక్కుదారులకు బండ్లబాట, అక్రమార్కులకు రాజబాట...?

ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కాదేది కవితకు అనర్హం అన్నట్లు, కాదేది (ప్రభుత్వ, అగ్రిగోల్డ్, అసైన్డ్ )ఆక్రమణకు అనర్హం అన్నట్లు చెలరేగిపోతున్న భూ అక్రమార్కులు గ్రామాల స్థాయి దాటి జిల్లాల స్థాయిలో హవా కొనసాగిస్తూ, శాసిస్తూ వాస్తవ హక్కుదారులను కాలరాస్తూ ఎదుగుతూ ఉన్నారు అనుటలో ఎటువంటి అతిశయోక్తి లేదు.అలాంటి అక్రమార్కులకు రెవిన్యూ అధికారులు ( కొందరు) వత్తాసు పలుకుతూ, స్వామి కార్యం స్వకార్యం నెరవేర్చుకుంటూ ఉండటం వల్ల అక్రమార్కులకు సులువుగా పనులు జరుగుతున్నవి అనడం బహిరంగ యదార్థం. ఈ మధ్యకాలంలో పామూరు నుంచి వివిధ ప్రాంతాలలో జరిగిన పలు భారీ భూ కుంభకోణాల్లో (కోట్ల రూపాయల) కొందరు పామూరుకు చెందిన ప్రముఖులు ఉన్నట్లు పట్టణంలో విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా కోట్ల రూపాయలు మింగిన కోట్లు విలువ చేసే ఒక భూ కుంభకోణం చిలికి చిలికి గాలి వానగా మారి పట్టణానికి చెందిన ఒక ప్రముఖుడి (హక్కు లేకుండా కోట్లు దండుకున్న) మెడకు చుట్టుకోబోతుందని ఊహాగానాలు



వినిపిస్తున్నవి.ఆ ప్రముఖుడు పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ నాకు ఎంతోమంది (అక్రమార్కులు) అండ దండలు ఉన్నాయి నన్నేమీ చేయలేరులే అని తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే సదరు అవతలి వ్యక్తులు పామూరు లో పలుదపాలు ఆ ప్రముఖుడి గురించి వాకబు చేసినట్లు సమాచారం అందుతుంది. ముందు ముందు ఈ రెవెన్యూ లీలలతో ఎన్ని కుటుంబాలు బజారున పడతాయో, మరెన్నీ వివాదాలకు కారణాలు అవుతాయో వేచి చూడాలి.

# పిచ్చుకలంక పర్యాటక రంగ అభివృద్ధిపై ఒబెరాయ్ ప్రతినిధులతో చర్చించిన..

## మంత్రి కందుల దుర్గేష్



ఆత్రేయపురం, (పిచ్చుకలంక)(శుభోదయం న్యూస్ ):సహజ సిద్ద ప్రకృతి రమణీయత గల ప్రాంతంగా విరాజిల్లుతున్న పిచ్చుకలంక లో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా ఒబెరాయ్ ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పర్యాటక రంగ అంశాలపై సమీక్షించడం అభినందనీయమని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సోమవారం ఆత్రేయపురం మండలం పిచ్చుకలంక గ్రామంలో పర్యాటక రంగ అభివృద్ధిపై ఒబెరాయ్ ప్రతినిధులతో క్షేత్ర స్థాయిలో పర్యటించి పర్యాటక రంగ అంశాలపై మంత్రి కందుల దుర్గేష్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందం, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చి చౌదరి, ఒబెరాయ్ హెూటల్స్ ప్రతినిధులు ఆర్ శంకర్, నవీన్ గోస్వామి, మాలూన్ తానేజ్ పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా ఓబెరాయ్ హెూటల్స్ ప్రతినిధులు పిచ్చుకలంక గ్రామాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలకు రావడం జరిగిందన్నారు. గత కొన్ని రోజుల క్రితం విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోను, పర్యాటక శాఖ మంత్రిగా నాతోనూ పిచ్చుకలంక పర్యాటక అభివృద్ధిపై చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. ఆ సందర్భముగా ఓబెరాయ్ హెూటల్స్ ప్రతినిధులు ఇప్పటికే గండికోట, తిరుపతి, విశాఖపట్నం ప్రాంతాల్లో విల్లాస్ స్థాయిలో రిసార్ట్స్ నిర్మించి పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వామ్లవుతామని వారు పేర్కొన్నట్లు తెలిపారు. ఆ సందర్భంలో రాజమండ్రి వద్ద పిచ్చుకలంక గ్రామంలో పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రకృతి సంపద ఉందని ఈ ప్రాంతాన్ని కూడా పరిగణనలోనికి తీసుకోవాలని వారికి చెప్పడం జరిగిందన్నారు. ఆ మేరకు ఓబెరాయ్ హెూటల్స్ ప్రతినిధి బృందం నేడు పిచ్చుకల్లంక గ్రామాన్ని సందర్శించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓబెరాయ్ హెూటల్స్ ప్రతినిధి బృందానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పిచ్చుకల్లంక పర్యాటక ప్రాంతం అభివృద్ధిపై శాసనసభ్యులు గోరంట్ల బుచ్చి చౌదరి, బండారు సత్యానందం, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వివరించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో పెద్ద స్థాయిలో రిసార్ట్స్ నిర్మించి టూరిజాన్ని అభివృద్ధి అభివృద్ధి చేస్తే ఉభయ గోదావరి జిల్లాలోని దేవాలయాలు వచ్చే యాత్రికులు అన్నవరం సత్యనారాయణ స్వామి, సామర్లకోట భీమేశ్వర స్వామి, ధవలేశ్వరంలో లక్ష్మి జనార్ధన స్వామి, అంతర్వేది,కోరుకొండలలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాలు టెంపుల్ టూరిజం గా ఉన్నాయని పేర్కొన్నారు. మారేడుమిల్లి వంటి ప్రాంతంలో పర్యావరణానికి హితమైన ఇకో టూరిజం, రాజమహేంద్రవరంలో గోదావరి తీరం, డా. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కేరళ ను తలపించే విధంగా ప్రకృతి అందాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. కేవలం టెంపుల్ టూరిజానికే పరిమితం కాకుండా పర్యాటకులను ఆకర్షించే విధంగా టూరిజాన్ని అభివృద్ధి పరచడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకులు కేవలం ఒక్కరోజు మాత్రమే కాకుండా రెండు మూడు రోజులు ఉండే విధంగా గోదావరి జిల్లాలోని అన్ని ప్రాంతాలను పర్యాటక రంగ అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. కడియం నర్సరీ ఆసియాలోనే ద్వితీయ స్థానాన్ని ఏర్పరచుకుందని, దాన్ని అభివృద్ధి చేసే దిశగా కెనాల్ బోట్ షికార్ ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి ఒబెరాయ్ సంస్థ వారు భాగస్వాములు అవుతారని వారికి ప్రభుత్వం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, పర్యాటక శాఖ మంత్రిగా నేను అన్ని విధాల సంపూర్ణ సహకారాన్ని అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ పిచ్చుక లంక ప్రాంతంలో ఉత్తర వైపుగా ఉన్న 56 ఎకరాలు స్థలాన్ని పర్యా టకంగా అభివృద్ధికి ఎంపిక చేయడం తెలిపారు. గ్రూప్ సభ్యులు ఎయిర్పోర్ట్ నుండి అన్ని మార్గాల ద్వారా స్థానికంగా చేరుకోవచ్చు అదేవిధంగా విజయవాడ విశాఖపట్నం నగరాల నుండి చేరుకోవడానికి గల మార్గాలు సమయాలపై అధికారులు అడిగి తెలుసుకున్నారన్నారు. అధికారులు గ్రూప్ సభ్యులు కోరిన సమాచారాన్ని సంపూర్ణంగా విపులంగా వివరిస్తూ వ్రాతపతులను సమర్పించారన్నారు. అదేవిధంగా ఛాయాచిత్ర ప్రదర్శన మ్యాపులు ద్వారా సభ్యులకు ఈ ప్రాంత భౌగోళిక స్థితిగతులు వరద సమయాలలో ఏ స్థాయిలో వరద ప్రవహిస్తుందన్న అంశాలపై కూడా అవగాహన పెంపొందించామన్నారు.స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు మాట్లాడుతూ పిచ్చుక లంక ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిది ద్దేందుకు గ్రూప్ సభ్యులు క్షేత్ర పరిశీలనకురావడం అభినందనీయమన్నారు పర్యాటక హబ్ ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దేం దుకు అవకాశాలు నిండుగా ఉన్నాయని తెలిపారు. ఔషధ మొక్కలు పెంపకానికి ఈ ప్రాంతం ఎంతో అనువై నదని అదేవిధంగా ఆహ్లాదకర వాతావరణం లో బోటి షికారు నిర్వహించడానికి అనువుగా ఉంటుంద న్నారు. కేరళకు మించిన అందాలు కోనసీమలో ఉన్నాయని తెలిపారు. మంచి ఎంటర్టైన్మెంట్ అవకాశం స్థానిక ప్రజానీ కానికి పిచ్చుకలంక ప్రాంత అభివృద్ధి ద్వారా లభించనున్నదన్నారు అన్ని అవకాశాలను మేళవించి మంచి టూరిజం ప్యాకేజీ ను తీసుకురావాలని ఆయన గ్రూప్ సభ్యులకు విన్నవించారు. శాసనస భ్యులు గోరంట్ల బుచ్చ య్య చౌదరి మాట్లాడుతూ పర్యాటక రంగ అభివృద్ధి మూలంగా స్థానికంగా ఉన్న యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడ నున్నాయన్నారు.పిచ్చుకలంక సుందరమైన ప్రాంతమని తెలిపారు. రాజమహేం ద్రవరంలో హేవలాకు బ్రిడ్జిని పర్యాటక ప్రాంతంగా చర్యలు చేపట్టామని తెలిపారు. కడియపులంక ప్రాంతం బోట్ షికారుకు అనువైనద న్నారు. ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా వివిధ రకాల శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు అనువుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మరోపక్క రిసార్ట్స్ ఏర్పాటు చేసి కడియపు లంక నర్సరీల ప్రభావాన్ని చాటి చెప్పే విధంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశాలు ఉన్నాయ న్నారు ప్రాచీన దేవాలయాల సంస్కృతీ సంప్రదాయాలు, చారిత్రక ప్రాముఖ్యం కలిగిన పుణ్య క్షేత్రాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోవడం జరుగుతో%శీ%దన్నారు. మానవ సమాజం సాంఘి కంగా సాంస్కృతికంగా, ఆర్థికంగా సాధించిన ప్రగతికి తోడ్పాటునందించిన రంగాల్లో పర్యాటకం ఒకటన్నారు. రవాణా రంగం తో పాటుగా ఉపాధి అవ కాశాలు కల్పనలో పర్యా టక రంగం అధిక ప్రాధాన్య త కలిగి ఉందన్నారు. పర్యాటక కేంద్రాల అభివృద్ధికి సమగ్ర జిల్లా ప్రణాళికల రూపకల్పన చేసి అమలు చేస్తుందని వాటిలో పిచ్చుకలంక పర్యాటక కేంద్రం ఒకటన్నారు ప్రాచుర్యం పొందిన పర్యాటక కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించటం ద్వారా ఆయా ప్రాంతాలు ఎక్కువ పర్యాటకులను ఆకర్షించేలా చేయటంపై ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు. నిర్మాణాత్మక మార్పు ద్వారా ఆధునిక ఆర్థిక వృద్ధి జరగాలంటే పర్యాటక రంగాన్ని ఒక సాధనంగా ఉపయోగ పడుతుందన్నారు. అదేవిధంగా ఉపాధికల్పన పెరుగుదలతో పాటు సుస్థిర మానవాభివృద్ధి సాధనకు పర్యాటక రంగం దోహదపడుతుందన్నారు. పర్యాటక ప్రాజెక్టుల వల్ల పర్యాటక రంగ అభివృద్ధితోపాటుగా ఇతర ఉత్పాదక కార్యకలాపాల అభివృద్ధికి అవకాశాలు మెరుగవుతా యన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మరియు శాసనసభ్యులు బండారు సత్యానందరావు లాకుల స్థితిగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఓబరాయి గ్రూపు వైస్ చైర్మన్ ఆర్ శంకర్, నవీన్ గోస్వామి తినేజ, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి. స్వామి నాయుడు, జిల్లా పర్యాటక అభివృద్ధికారి పి.వెంకటాచలం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి ఎస్ వి వి సత్యనారాయణ, స్థానిక నాయకులు బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ గురురాజు ప్రభుత్వ హెూమియో కళాశాలలో 2024 - 25 వార్షిక విద్యా సంవత్సరంలో...

### పీజీ కోర్సులకు ఢిల్లీ స్థాయిలో కృషి చేసి అనుమతులు సాధించిన ఎమ్మెల్యే రాము




గుడివాడలోని(శుభోదయం న్యూస్ ): డాక్టర్ గురురాజు ప్రభుత్వ హెూమియో కళాశాలలో 2024 - 25 వార్షిక విద్యా సంవత్సరంలో పీజీ కోర్సులకు అనుమతులు ఇస్తూ... జాతీయ హెూమియో మండలి ఉత్తర్వులు జారీ చేసింది. వసతులు లేమీ మరియు ప్రొఫెసర్ల కొరతతో ప్రతిష్టాత్మకమైన గురురాజు ప్రభుత్వ హెూమియో కళాశాలలో 24 పీజీ కోర్సు సీట్లను నిలుపుదల చేశారు.ఎన్నో ఏళ్ల ఘన చరిత్ర ఉన్న గుడివాడ హెూమియో కళాశాలలో అకస్మాత్తుగా పి.జీ సీట్లను రద్దు చేయడంతో తామంత నష్టపోతామంటూ ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రామును హెూమియో విద్యార్థులు కలిసి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో ఏలూరు రోడ్డులోని కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.... ప్రిన్సిపల్ రమాదేవితో కోర్సు రద్దుకు గల కారణాలపై సంప్రదించారు....కళాశాలలో ఎన్ సి హెచ్ బృంద సభ్యులు పర్యటించిన అనంతరం..... ప్రొఫెసర్ల కొరత, వసతులు లేమీ కారణంగా పీజీ సీట్లను నిలుపుదల చేసినట్లు ఎమ్మెల్యే ప్రిన్సిపల్... ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు.వెంటనే స్పందించి ఆయుష్ కమిషనర్ రాజేంద్ర కుమార్ తో ఎమ్మెల్యే రాము మాట్లాడారు...... అనంతరం ఢిల్లీలోని జాతీయ హెూమియో మండలి అధికారులతో సమస్య పరిష్కారానికి సంప్రదించారు. ఉన్నత స్థాయిలో ఎమ్మెల్యే రాము చేసిన కృషి ఫలితంగా స్పందించిన ఎన్ సి హెచ్ అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొని.... హెూమియో కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సులను అనుమతి ఇస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.తమ సమస్యపై ఢిల్లీ స్థాయిలో కృషిచేసి పరిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు విద్యార్థులు ధన్యవాదాలు తెలియచేశారు..... ప్రతిష్టాత్మకమైన గురురాజు ప్రభుత్వ హెూమియో కళాశాలలో పీజీ కోర్సులు కొనసాగేలా చర్యలు తీసుకున్న రామును కళాశాల ప్రొఫెసర్స్ అభినందించారు.

## నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయానికి విచ్చేసిన ఎం.పి.కేశినేని శివ నాథ్




స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్ ): ఎం.పి కేశినేని శివ నాథ్ ను కలిసిన ఎన్.టి.ఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు నెట్టం రఘురామ్, జగ్గయ్య పేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య,ఎన్డీయే కూటమి స్థానిక నాయకులు, ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఎం.పి కేశినేని శివనాథ్వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి తాగునీటి సమస్య పరిష్కరిస్తానన్న ఎం.పి.కేశినేని శివనాథ్నందిగామ, కొండపల్లి మునిసిపల్ చైర్మన్ ఎన్నికలు జరిపించేందుకు త్వరలోనే ఎన్నికల అధికారులు కలుస్తామన్న ఎంపీ కేశినేని శివ నాథ్.

## సిఐ భీమా నాయక్ సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన షేక్ కాజా రహమతుల్లా




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన భీమా నాయక్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ సీనియర్ నాయకులు, పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రాజా రహమతుల్లా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో జటిలంగా మారిన ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా సిఎస్పురం రోడ్డు నుంచి చెరువు వైపుగా వేసిన రోడ్డును పూర్తిస్థాయిలో వినియోగించుకుంటే కొంత ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన సూచించారు.సీఐకి శు భాకాంక్షలు తెలిపిన వారిలో పలువురు పట్టణ టిడిపి ప్రముఖులు ఉన్నారు.

## శ్రీకృష్ణ దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీకృష్ణ దేవస్థానంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ రాధాకృష్ణుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన వేద పండితులు వితమి కుమారస్వామి వేదమంత్రాలతో ఘనంగా పూజలు జరిపారు. పూజానంతరం శ్రీకృష్ణ దేవస్థానం నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ



చెనికల న్నికల పెదమాల కొండయ్య , చెనికల మాల కొండయ్య (పెద్దాయన) పెదవెంగయ్య, వెంగళరావు, నాగయ్య, మల్లికార్జున, బొడ్డు వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్ చెనికల నాగేశ్వరరావు, చినమాల కొండయ్య, నాయుడు, చంద్రయ్య, గాగయ్య, నాగేశ్వరరావు, మిరియం గురవయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, నోరు బోయిన గిద్దయ్య యాదవ్ , దారపనేని రాజేంద్రప్రసాద్ , నాగినేని రమేష్ బాబు, గడుపూటి వెంకటేశ్వర్లు, చెనికల మల్లికార్జున (బెంగళూరు) మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్, మానం వెంగయ్య, చెనికల నాగరాజు, నాగార్జున, వెంకటేశ్వరరావు (బచ్చు) బైరెడ్డిని, దారపనేని ని దుశ్శాలువలతో సన్మానించి పూలదండలతో సత్కరించి, శ్రీకృష్ణ చిత్రపటాన్ని అందజేశారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని చెనికల మాలకొండయ్య, రమాదేవి దంపతులు ఏర్పాటు చేశారు. ఊరేగింపు బండి డెకరేషన్ నల్లగొర్ల పెద ఓబయ్య అండ్ బ్రదర్స్, భజన కార్యక్రమం బొడ్డు వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్, నాగరాజు, డీజే బండి ని చెనికల ప్రసాద్ ఏర్పాటు చేశారు. చెనికల వారి కుటుంబల సభ్యులు, మానం వారి కుటుంబ సభ్యులు, బొడ్డు వారి కుటుంబ సభ్యులు ఏర్పాట్లను ఆద్యాంతం పరిశీలించారు.

## మెంటా ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన డాక్టర్ కవిత జన్మదిన వేడుకలు

### వందమంది పేదలకు చీరలు పంపిణీ చేసిన మెంటా నరసింహారావు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సతీమణి డాక్టర్ ముక్కు కవిత జన్మదిన వేడుకలు స్థానిక పంచాయతీ కార్యాలయము నందు కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి హరిబాబు, మాజీ సర్పంచ్ డివి మనోహర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**100 మంది పేదలకు చీరలు పంపిణీ**



డాక్టర్ కవిత జన్మదిన వేడుకలు సందర్భంగా టిడిపి యువ నాయకులు మెంటా నరసింహారావు వందమంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్, స్వయంకృషి నాయబ్ రసూల్, షేక్ గౌస్ బాషా, షేక్ హాజీ గౌస్, వాయినేని రాఘవ, కోడిగుంపల నాయిబ్ రసూల్, గుత్తి మహేష్, దేవరపు మాల్యాద్రి, డోలా శేషాద్రి, సాంబయ్య, సరాబు చంద్ర, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సిఐ భీమా నాయక్ సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన షేక్ హాజీ గౌస్




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన భీమా నాయక్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం మైనారిటీ నాయకులు, ముస్లిం సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు షేక్ హాజీ గౌస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో జటిలంగా మారిన ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా సిఎస్పురం రోడ్డు నుంచి చెరువు వైపుగా వేసిన రోడ్డును పూర్తిస్థాయిలో వినియోగించుకుంటే కొంత ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన సూచించారు.సీఐకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆర్ఆర్ రఫీ, కోడిగుంపాల నాయబ్ రసూల్, షేక్ మాచర్ల రెహమాన్,షేక్ సంధాని, షేక్ చిన్న హజరత్, పత్తు మస్తాన్, అస్లీమ్, ముబీన మౌలాలి పలువురు పట్టణ టిడిపి ప్రముఖులు ఉన్నారు.

## సిఐ భీమా నాయక్ సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన భీమా నాయక్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పామూరు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో జటిలంగా మారిన ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా సిఎస్పురం రోడ్డు నుంచి చెరువు వైపుగా వేసిన రోడ్డును పూర్తిస్థాయిలో వినియోగించుకుంటే కొంత ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన సూచించారు.సీఐకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఈనాడు గోపాల్, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, గాదంశెట్టి గురు నారాయణ, కారం శెట్టి నారాయణ, చిన్ని రమణయ్య, ఇమ్మడిశెట్టి హరి, పరకోటి చంద్ర, విశ్వనాధుని రాజేంద్ర, విశ్వనాధుని మోహన్ రావు, నల్లమల అఖిల్ పలువురు ప్రముఖులు ఉన్నారు.

## అర్హత గల "యోగ శిక్షకుల" దరఖాస్తులకు ఆహ్వానం !




టంగుటూరు(శుభోదయం న్యూస్ ):స్థానిక ఆయుర్వేద కేంద్రంలో శిక్షకులుగా నియామకాలు కొరకు ఈనెల 31 శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక ఆయుర్వేద వైద్య కేంద్రంలో హాజరుకావాలని కేంద్రం వైద్యులు వి ప్రియాంక సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా డిప్లమో అర్హత కలిగిన యువతి యువకులకు నియామకాల్లో మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఈనెల 31 శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక ఆయుర్వేద వైద్య కేంద్రంలో సంప్రదించాలని ఆమె తెలిపారు. ఇతర వివరాలు కావలసిన వారు 9618157158 నంబర్ లో సంప్రదించవలసిందిగా ప్రియాంక తెలిపారు.

## మిత్రుడి అంత్య క్రియలకు పది వేలు ఆర్థిక సహాయం అందించిన పాల్యం సుధాకర్



తనకల్లు, (శుభోదయం న్యూస్): తన చిన్ననాటి స్నేహితుడు మనోహర్ చనిపోయిన విషయం తెలుసుకొని బెంగళూరు నుండి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం 10000 ఆర్థిక సహాయాన్ని అందించి, భవిష్యత్తులో వారి పిల్లల చదువును నేనే భరిస్తానని హామీ ఇచ్చి తనకున్న పెద్ద మనసును



చాటుకున్నాడు పాలెం సుధాకర్. ఇలాంటి రోజుల్లో కూడా అలాంటి మంచి వ్యక్తులు ఉన్నారంటే నమ్మశక్యంగా లేదు. స్నేహితులు పేదవారైతే మరిచిపోయే ఈ రోజుల్లో తాను ఎంత ఎంత ఎత్తుకు ఎదిగిన చిన్ననాటి స్నేహితులను మర్చిపోకుండా గుర్తుపెట్టుకుని స్నేహానికి అంతస్తులతో పనిలేదని నిరూపించాడు రియల్టర్ పాల్యం సుధాకర్.

## ప్రభుత్వ ఆసుపత్రి లో మంకీ పాక్స్ కు ప్రత్యేక వార్డు ఏర్పాటు...



(శుభోదయం న్యూస్ ):దేశంలో ఇటీవల మంకీపాక్స్ కేసులు పెరుగుతున్నాయి. దీంతో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది...ఒక వేళ ఏపీలో కేసులు వస్తే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టేందుకు విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరు పడకలు, అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు...ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో సూపర్ స్పెషాలిటీ బ్లాక్ లో వార్డును ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేష్ వెల్లడించారు.

## ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కుప్పాల



సిద్దవటం, (శుభోదయం న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిద్దవటం మండలం పాలకొండ్రాయినిపల్లె గ్రామానికి చెందిన ఉమ్మడి కడప జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు కుప్పాల వెంకటసుబ్బయ్యను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు యలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ చారిత్రాత్మక స్థానిక ప్రభుత్వాల ఉద్యమంలో పంచాయతీరాజ్ ప్రజా ప్రతినిధుల పోరాటాలలో మీరు భాగస్వాములై చురుగ్గా పాల్గొన్నానని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కుప్పాల వెంకటసుబ్బయ్య తెలిపారు.

## శ్రీ సాయి పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయ సిబ్బంది శుభాకాంక్షలు



సిద్దవటం, ఆగస్టు 26 (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని సిద్దవటం బ్రాహ్మణ వీధిలో ఉన్న శ్రీ సాయి పాఠశాల యాజమాన్య సిబ్బందికి ఆ పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేనియులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య ప్రిన్సిపాల్ రేవతి దేవి కి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అడ్వాన్సుగా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు 25 వ సంవత్సరం పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతూ మాలాంటి ఎంతో మందికి నిరుద్యోగులకు ఉపాధి కల్పిం చారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శ్రీ సాయి పాఠశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు ఉపాధ్యాయ సిబ్బంది అందరూ విద్యార్థులు కలిసి పాఠశాల యజమానానికి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు ఫోటో పాఠశాల యాజమాన్యం.

## లెప్రసీపై అవగాహన సదస్సు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : పిడింగొయ్యి గ్రామంలో తెల్ల మేకల సూర్య కృష్ణ గృహం వద్ద బ్రైటర్ ఫీచర్ డెవలప్మెంట్ ట్రస్ట్ రీచ్ మీ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో లెప్రసీ (కుష్టు)వ్యాధిపై డాక్టర్ రంగనాథ్ చే ఆదివారం అవగాహన సదస్సు జరిగింది. కుష్టు వ్యాధి అంటువ్యాధి కాదని, అభివృద్ధి చెందిన వైద్య విధానం, సమాజంలో మార్పుల కారణంగా ఇప్పుడు చాలా వరకు వ్యాధి తగ్గిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు గంధం వెంకటరత్నం, ఆర్ ఈశ్వర్ ప్రభు, తోట వెంకటేశ్వరరావు, కౌలూరి పాపారావు, వీరమల్ల నాగరాజు, విత్తనాల శేఖర్ బాబు, బాబ్జి, వినీల తదితరులు పాల్గొన్నారు. శిక్షణ తరగతుల అనంతరం తెల్ల మేకల సూర్య కృష్ణమణి దంపతులకు బ్రైట్ ఫ్యూచర్ డెవలప్ డెవలప్మెంట్ సంస్థ సభ్యులు రంగనాథ్ బాపామని దంపతుల చేతుల మీదుగా చిరు సత్కారం జరిగింది.

## హీరో రవితేజ కోసం అభిమానుల ప్రత్యేక పూజలు




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : షూటింగ్ లో జరిగిన ప్రమాదంలో గాయపడిన హీరో రవితేజ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ రాజమండ్రి సిటీ రవితేజ ఫాన్స్ అధ్యక్షులు డాన్ శీను ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి గుడిలో రవితేజ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాన్ శీను మాట్లాడుతూ మాఅభిమాన హీరో రవితేజకి జరిగిన చిన్న ప్రమాదాన్ని సోషల్ మీడియాలో అతనికి పెద్ద ప్రమాదం జరిగిందని., ఇక కోలుకోలేరు అంటూ వచ్చిన వార్తలనిఖండిస్తున్నామన్నారు. ప్రమాదం అనంతరం ఒక సాధారణ సర్జరీ తో కోలుకున్నారని, ఆయన త్వరలోనే షూటింగ్లో పాల్గొని మళ్లీ మంచి విజయాలు మనకు అందిస్తారని తెలియజేశారు. సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారం నమ్మొద్దని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న సీటీఆర్ఐ బాసి, రాజమండ్రి ప్రభాస్ ఫ్యాన్స్ సిటీ ప్రెసిడెంట్ వై.దేవిప్రసాద్ మాట్లాడుతూ అందరి హీరోల అభిమానులని కలుపుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాన్ శీనుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అభిమాని గుణ్ణం శ్యాంసుందర్,సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు సేవాసమితి అధ్యక్షులు తనూజ్,గోపీచంద్ రాజమండ్రి ప్రెసిడెంట్ శ్యామ్,రాజమండ్రి సిటీ మహేష్ బాబు ఫ్యాన్స్ వైస్ ప్రెసిడెంట్ చందు, ఇతర హీరో అభిమానుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అరచేతిలో నేస్తం.. మితిమీరితే అనర్థం



తనకల్లు, (శుభోదయం న్యూస్): సెల్ అతిగా వాడడంతో శారీరక, మానసిక సమస్యలుసామాజిక మాధ్యమాల వలలో విలవిల సగటున ప్రతిఒక్కరు రోజుకు 70 సార్లు ఫోన్ చూస్తున్నారుఅతిగా ఫోన్ చూడడం వల్ల 20శాతం మంది కెరీర్‌లో వెనకబడుతున్నారు. ఈతరం ఆధునిక సాంకేతికతకు కేరాఫ్ చిరునామా స్మార్ట్‌ఫోన్. ఆన్‌లైన్ తరగతులతో ఒక్కో కుటుంబంలో సెల్‌ఫోన్ల వినియోగం పెరిగింది. సరైన మార్గంలో వాడిన వారికి ఆసరా అవుతుంది. అతిగా వినియోగిస్తే వ్యక్తిగతంగా..వృత్తిగతంగా అసమర్థులుగా చేస్తోందని మనస్తత్వ నిపుణులు హెచ్చరిస్తున్నారు. శారీరక, మానసిక సమస్యలతో వచ్చిన వారిని ప్రశ్నించినపుడు ఏదోరూపంలో మొబైల్ వినియోగంతో సంబంధం ఉన్నట్టు వైద్యపరీక్షల్లో గుర్తిస్తున్నారు. అకస్మాత్తుగా ప్రవర్తనలో లోపం గుర్తిస్తే తప్పకుండా ఫోన్‌లో మునిగినట్లేనని వైద్యులు చెబుతున్నారు.

### శారీరక ఇబ్బందులు

స్క్రీన్ సమయం పెరగడంతో శారీరక శ్రమ తగ్గి అధికబరువు ఊబకాయంతో జీవనశైలి వ్యాధులు రాత్రిళ్లు ఎక్కువ సమయం మేల్కొనడంతో నిద్రలేమి వినికిడి సమస్యలు కళ్లు పొడిబారటం, తలనొప్పి, పార్శ్వపునొప్పి, దృష్టిలోపం రోజూ 6గంటలకు పైగా వాడితే చిటికెన వేలు నొప్పి (స్మార్ట్‌ఫోన్ పింక్) బైక్ నడుపుతూ మెడ ఒక వైపు వంచి ఫోన్ మాట్లాడటంతో మెడనొప్పి ఎక్కువసేపు మాట్లాడేందుకు ఒకే చేతిని ఉపయోగించటంతో మోచేతినొప్పి (సెల్‌ఫోన్ ఎల్బో) రోజూ రెండు గంటలు స్క్రీన్ బ్రేక్ ఇచ్చేద్దాం- డాక్టర్ గీత చల్లా, మనస్తత్వ విశ్లేషకులురోజులో కొంత సమయం స్క్రీన్‌కు బ్రేక్ ఇచ్చేద్దాం. రోజూ 2 గంటలు ఫోన్ ముట్టకుండా విరామం ఇవ్వండి. పిల్లలకు మెదడుకు పదనుపెట్టేలా ఆటలు, పజిల్స్ ఇవ్వొచ్చు. సామాజిక మాధ్యమాలు, ఇతర అంశాలు చూసేందుకు నిర్దేశిత సమయాన్ని కేటాయించుకోవాలి. కంటిపై ఒత్తిడి తగ్గించండి

**- డాక్టర్ దివ్యనటరాజన్, ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి**

విద్యార్థులు స్క్రీన్ ఉపయోగించేటపుడు పెద్దవాటిని ఎంపిక చేసుకోవాలి. మెడ, వెన్నుపై ఒత్తిడి పడకుండా సరైన భంగిమలో కూర్చొని చదవాలి. స్క్రీన్ ప్రొటెక్టర్లు ఉపయోగించాలి. కళ్లు పొడిబారకుండా ప్రతి 20 నిమిషాలకోసారి 20 అడుగుల దూరంలో ఉన్నవాటిని చూస్తూ కంటి కండరాలను కదపాలి.

## ఆర్యాపురం శ్రీ రాధాకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : స్థానిక ఆర్యాపురంశ్రీకృష్ణ చైతన్య మిషన్,ఆశ్రమం, శ్రీ గౌరాంగ రాధాకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీల త్రిదండి స్వామి భక్తి వైభవ పూరీ గోస్వామి మహారాజ్, శ్రీల ఆచార్యదేవ శ్రీ త్రిదండి స్వామి భక్తి కమల గోవింద గోస్వామి మహారాజ్ ఆశీస్సులతో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీ త్రిదండి స్వామి భక్తి కంకణ బన మహరాజ్ సోమవారం ఉదయం 4న్నరకు మంగళహారతితో మొదలుపెట్టి, తులసి ప్రదక్షిణ, నగర సంకీర్తన, గోపూజ, హరినామ సంకీర్తన తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆశ్రమం ఇన్చార్జ్ శ్రీపాద హరిదాస్ బ్రహ్మచారి తెలిపారు. గౌకుల్ టీవీఎస్ అధినేత నారా వివి సత్యనారాయణ, ఎస్బి మోటార్స్ అధినేత ఎం. రంగప్రసాద్, నిమ్మలపూడి గోవింద్, పలువురు భక్తులు పాల్గొన్నారు.



## కళాకారులకు చీరలు పంపిణీ



రాజమహేంద్రవరం రూరల్, (శుభోదయం న్యూస్) : ధవళేశ్వరం ఎర్రకొండ హైవే రామాలయం దేవాలయం దగ్గర జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని జనసేనపార్టీ ఎర్రకొండ అధ్యక్షుడు ముచ్చకర్ల అప్పారావు ఆధ్వర్యంలో కోలాటం కళాకరులకు చీరల పంపిణీ చేశారు. ధవళేశ్వరం జనసేన పార్టీ అధ్యక్షుడు అమ్మ ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని చీరల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సేవా కార్యక్రమాల్లో భాగంగా కళాకారులకు చీరలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో లోకేష్, సాయి, ఆవాల శివ, ముచ్చకర్ల సిద్దు, రవి. వాన నారాయణ, నాయుడు, సోమిరెడ్డి నాయుడు, బండి అర్జున్ రావు జనసేన పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## త్వరలోనే జగ్గంపేట, కిర్లంపూడిలో అన్నా క్యాంటీన్ల ఏర్పాటు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా (జగ్గంపేట), శుభోదయం న్యూస్ : స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం ఆర్థిక సహాయం అందించిన ధాత జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి స్వర్గీయ ముసిరెడ్డి ఆంజనేయులు కుమారుడు కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ముసిరెడ్డి నాగేశ్వరరావు సోదరుడు ఆదినారాయణ, శ్రీనివాస్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల నోటి కాడ అన్నం లాగి అన్న క్యాంటీన్లు రద్దు చేసినందుకు నిరసనగా జగ్గంపేటలో గత సంవత్సరం 8 మాసాలుగా అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం జగ్గంపేట, కిర్లంపూడి లలో అన్నా క్యాంటీన్ సెకండ్ ఫేజ్ లో ఏర్పాటు చేసేందుకు ఏర్పాటు చేస్తుందని అందులో భాగంగా స్థల పరిశీలన కూడా చేశామని ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో ఈ అన్నా క్యాంటీన్ కొనసాగుతుందని ఈ వారం కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో ఈ అన్న క్యాంటీన్లో పేదలకు అన్నదానం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వరరావు, జాస్తి వసంత్, దేవరపల్లి మూర్తి, బచ్చల సుధీర్, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య, కోదూరి రమేష్, ఎండి కాజా, సాంబత్తుల చంద్రశేఖర్, ఏజ్రా శాస్త్రి, హరి గోపాల్, నాగిరెడ్డి, అనిల్,ప్రేమ స్వరూప్ బుజ్జి, తుమ్మల కిషోర్, వాన శెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే డేవిడ్ రాజు మృతి బాధాకరం - మంత్రి డోల



టంగుటూరు (శుభోదయం న్యూస్) : మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు మృతి చాలా బాధాకరమైన విషయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సోమవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఒంగోలు క్లౌ పేట రెండ వ వీధి లోని డేవిడ్ రాజు స్వగృహంలో ఆయన పార్థివ దేహానికి మంత్రి బాల వీరాంజనేయ స్వామి మరియు ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎలక్షన్ బాబు నివాళులర్పించారు. తదనంతరం మంత్రి వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ డేవిడ్ రాజు ఎంపీపీ స్థాయి నుండి కష్టపడి ఎదిగి జడ్పీ చైర్మన్ గా ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. సంతనూతలపాడు ఎర్రగొండపాలెం శాసనసభ్యులుగా ప్రజలకు విశేష సేవలు అందించారని మంత్రి కొనియాడారు. రాజకీయాల్లో నైతిక విలువలు పాటిస్తూ డేవిడ్ రాజు ఈ పదవిలో ఉన్న ప్రతిక్షణం ప్రజాసేవకు పాటుపడ్డారన్నారు. డేవిడ్ రాజు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఘనంగా జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలో బాల బాలికలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ కార్యదర్శి దర్శి సత్యనారాయణ, అధ్యక్షులు డాక్టర్ కొట్టే వెంకటేశ్వర్లు, సమితి కార్యదర్శి వరద ఓబులేసు, ప్రధాన ఆచార్య చింతలపూడి సౌజన్య, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో పెద్దన్నయ్య పాత్ర సర్పంచులదే



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని 25 పంచాయతీల సర్పంచులతో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పెద్దన్నయ్య పాత్ర సర్పంచులు పోషించి గ్రామాల్లోని యువత చెడు మార్గాన నడవకుండా, ముఖ్యంగా మత్తు పదార్థాలకు మధ్యానికి బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ పెద్దగా సర్పంచ్ గా వారిదే బాధ్యత అని ఆయన అన్నారు. దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు అనేది నిజం అవుతుందని ఆయన అన్నారు. గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు, పేకాట, కోడి పందాలు లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించకూడదని ఎవరైనా నిర్వహిస్తే తనకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు సర్పంచులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యకు కారణం మనమే, పరిష్కారం చేయవలసింది మనమే



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో జటిలంగా మారిన ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి వివిధ కోణాల్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్. అందులో భాగంగా సోమవారం పట్టణంలోని అన్ని వ్యాపార సముదాయాల యజమానులతో స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా షాపుల యజమానులు షాపుల పరిధి దాటి వస్తువులను ఉంచడం వల్ల, షాపు ముందు మరొక బండి బాడుగకు ఇవ్వడం వల్ల, ద్విచక్ర వాహనాలు రోడ్లకు ఇరువైపులా ఆపడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రం అయిందని అన్నారు. సోమవారం నుంచి గురువారం లోపు పట్టణంలో ఎక్కడా ఎటువంటి అడ్డంకులు ఉండకూడదని, ఎవరికి వారే ట్రాఫిక్ సమస్య ప్రతి ఒక్కరిది అని గుర్తించి, పట్టణ ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలని ఆయన సూచించారు. గురువారం లోపు ప్రతి ఒక్కరూ తమ విధిగా తన విజ్ఞప్తిని పాటించాలని ఆయన సున్నితంగా హెచ్చరించారు. అలా చేయని యెడల చట్టం తన పని తాను చేస్తుందని, అంత దూరం ఎవరు తెచ్చుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన వివిధ వ్యాపార సంస్థల యజమానులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక ఆశయాలను ముందుకు తీసుకువెళ్దాం : గద్దర్ వెన్నెల



సత్తెనపల్లి, (శుభోదయం న్యూస్): సమాజంలో పీడిత వర్గాలయిన కార్మికులు, రైతు కూలీలు, ఆదివాసీలు, దళిత గిరిజనులు, మహిళా వర్గాలలో చైతన్యం తీసుకువచ్చి ఉద్యమాల దిశగా వారిని పయనింపచేసి సమసమాజం స్థాపించటం కోసం, తన జీవితాన్ని అంకితం చేసి అమరుడైన గద్దర్ ఆశయాలను తనతో పాటు, ప్రజాస్వామ్యవాదులు, సాంస్కృతిక వారసులు, ప్రజాసంఘాల నాయకులు, అభిమానులు అందరిపై ఉందని ప్రజా యుద్ధనౌక గద్దర్ కుమార్తె వెన్నెల పిలుపునిచ్చారు. సత్తెనపల్లి నియోజకవర్గ గద్దర్ సాంస్కృతిక సంస్మరణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పరివర్తన పాఠశాల ఆవరణలో జరిగిన గద్దర్ ప్రథమ వర్ధంతి సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) పల్నాడు జిల్లా కార్యదర్శి జెల్డి విజయ ప్రసాద్ అధ్యక్షత వహించారు.వెన్నెల తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సమాజంలోని అసమానతల మీద, వివక్షత మీద, వర్తమాన సామాజిక అంశాలమీద వేలాది పాటలు రాసి, కాళ్ళకు గజ్జెలు కట్టి, దేశవ్యాప్తంగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి ఆయా వర్గాలలో చైతన్యం నింపి ఆత్మగౌరవం పెంపొందేలా చేశారని పేర్కొన్నారు.దళిత మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొరబండి ఆంథోనీ మాట్లాడుతూ గద్దర్ చాలా కాలం పాటు విప్లవ ఉద్యమ ప్రచార కర్తగా జీవితాన్ని గడిపినప్పటికీ, తర్వాతి కాలంలో అంబేద్కర్ గారి సిద్ధాంతాలకు ఆకర్షితుడై బహుజన వర్గాల రాజ్యాధికార దిశగా అడుగులు వేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చుక్కా చంద్రపాల్ మాట్లాడుతూ గద్దర్ మరణం బడుగు బలహీనవర్గాలకు తీరని లోటని, ఆశయాలను కొనసాగించటమే మనం ఇచ్చే నివాళి అన్నారు. గద్దర్ సాంస్కృతిక సంస్మరణ సమన్వయ కమిటీ కన్వీనర్ గుంటూరు ఆశీర్వాదం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ దాసరి జ్ఞానరాజ్ పాల్, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీ పెండెం బాబూరావు,దళిత బహుజన ఫ్రంట్ జిల్లా కన్వీనర్ సాతులూరి రామాంజనేయులు, దళిత మహాసభ నాయకులు కొరబండి బాబూరావు, పిల్లి చెన్నారావు, మాజీ కౌన్సిలర్ పెద్దింటి వెంకటేశ్వర్లు, ప్రజా చైతన్య భారతి అధ్యక్షుడు దూపగుంట్ల జానకీ రామారావు, అమ్మ చేయూత చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు కుమ్మరి దస్తగిరి, దారా ముసలయ్య తదితరులు ప్రసంగించారు. అనంతరం గద్దర్ సాంస్కృతిక సంస్మరణ సమన్వయ కమిటీ కన్వీనర్ గుంటూరు ఆశీర్వాదం , సభ్యులు ఏకుల రాజశేఖర్, జడా కమలకుమార్, మాతంగి సుధాకర్, పురం సుందరరావు,తురిమెళ్ళ కోటేశ్వరరావు, శావా శాంతయ్య, ఆరె బాబు వెన్నెల ఘనంగా సత్కరించారు. కొరబండి ఆంథోనీ వెన్నెలకు ప్రత్యేక జ్ఞాపికను అందించారు.

## 70సంవత్సరాల మహావృక్షం (రావి) తరలింపు

### -మెడికల్ కళాశాలలో మహావృక్షం పునర్జన్మ



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):రోడ్డు విస్తరణలో భాగంగా రాజమహేంద్రవరంలో సుమారు 70 సంవత్సరాలు వయసుగల రావి మహా వృక్షాన్ని కూకటివేళ్లతో పెకలించి రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐ కాన్స్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఇమ్మని వెంకట్, తీగల రాజు (ట్రాన్స్ ప్లాంటేషన్ ) వేరే చోట ఆ మహా వృక్షానికి పునర్జన్మను ప్రసాదించారు. వివరాల్లోకి వెళితే రాజమహేంద్రవరం మోరంపూడి జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ కు అతిసమీపంలో నేషనల్ హైవేకు ఆనుకుని ఉన్న భారీ వృక్షం (రావిచెట్టు, అశ్వత్థ వృక్షము మర్రి జాతికి చెందిన ఒక చెట్టు) సమీపంలో తరచు వాహన ప్రమాదాలు జరగడంతో మహా వృక్షాన్ని తొలగించాలని నేషనల్ హైవే అథారిటీ నిర్ణయం తీసుకుంది. విషయం తెలుసుకున్న రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ ఆధ్వర్యంలో ఈ చెట్టును తొలగించి పునర్జనము ప్రసాదిస్తామని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగానే సుమారు 30 రోజుల పాటు శ్రమించి సుమారు 35టన్నుల బరువుగల రావి చెట్టును 50టన్నుల క్రేన్ సహాయంతో కూకటివేళ్ళతో పెకలించి ఓఎన్జిసి సంస్థ సహకారంతో ఆదివారం రాత్రి రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీ ఆవరణలోకి (దాదాపు 8కిలోమీటర్లు) పోలీసులు , అధికారులు ప్రజలకు, ప్రయాణికులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా తరలించారు. అనంతరం మెడికల్ కళాశాల ఆవరణలో ఈ మహా వృక్షానికి భారీ గుంత తవ్వి పూజలు నిర్వహించారు. ఆవుపంచకంతో శుద్ధిచేసి వృక్షం ఆరోగ్యంగా ఎదిగేందుకు సేంద్రీయ ఎరువును మొదలు చుట్టూ వేసి వృక్షాన్ని నాటారు.

## ఫేక్ ఫోన్ పే మోసగాళ్ళను అరెస్ట్ చేసిన అవనిగడ్డ సీఐ యువకుమార్




అవనిగడ్డ రిపోర్టర్: (శుభోదయం న్యూస్):ఫేక్ ఫోన్ పే మోసగాళ్ళను అరెస్ట్ చేసినట్లు అవనిగడ్డ సీఐ యువకుమార్ తెలిపారు. సోమవారం ఆయన అవనిగడ్డ సర్కిల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కోడూరు మండలం కృష్ణాపురంలో ఉన్న ఆదిత్య పెట్రోల్ బంకు వద్దకు ఇటీవల గుంటూరుకు చెందిన మేకల మోషే, జయపురం గ్రామానికి చెందిన నలుగురు మైనర్లు పలుమార్లు వచ్చి ఫేక్ ఫోన్ పే ద్వారా నగదు పంపినట్లు మోసం చేసి రూ.4,800 కాజేసినట్లు తెలిపారు. దీనిపై బంక్ యజమాని కోడూరు పోలీసులకు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదు మేరకు అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ పర్యవేక్షణలో తాను, కోడూరు ఎస్ఐ శిరీష కేసు దర్యాప్తు చేసి ఫేక్ ఫోన్ పే ద్వారా మోసం చేసిన ఐదుగురిని కోడూరు మండలం ఉల్లిపాలెం తెలుగుతల్లి విగ్రహం వద్ద గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి ఫేక్ ఫోన్ పే మోసానికి వినియోగించిన నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ మోసం ద్వారా పొందిన సొమ్మును సదరు యువకులు మద్యం సేవించేందుకు వినియోగించినట్లు తెలిపారు.

# గంజాయి కేసుల్లో లింకుల ఛేదనలో పురోగతికి ప్రత్యేక బృందాలు విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం జిల్లాలోని (శుభోదయం న్యూస్):వివిధ పోలీసు స్టేషను పరిధిలో నమోదై, దర్యాప్తులో ఉన్న కేసుల్లో నిందితుల లింకులను ఛేధించేందుకు, ఆయా కేసుల్లో మరింత పురోగతి సాధించేందుకు ఎస్ఐల నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వారిని ఇతర రాష్ట్రాలకు పంపినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆగస్టు 26న తెలిపారు. ఇటీవల జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై, దర్యాప్తులో ఉన్న కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించారు. ఆయా కేసుల్లో ఇంతవరకు చేపట్టిన దర్యాప్తు, సాధించిన పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొన్నారు. దర్యాప్తులో ఉన్న గంజాయి కేసుల్లో ఇప్పటి వరకు అరెస్టు అయిన నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు ఆయా కేసులతో సంబంధం ఉన్న ఇతర నిందితుల లింకులను ఛేధించేందుకు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. గంజాయిని ఎక్కడ, ఎవరివద్ద నుండి కొనుగోలు చేసింది, కొనుగోలులో సహకరించిన వ్యక్తులు, మధ్యవర్తులుగా వ్యవహరించిన వ్యక్తుల వివరాలు, వారు ఎవరికి విక్రయాలు జరిపేది, ఎవరు వినియోగించేది అన్న వివరాలను రాబట్టాలన్నారు. ఇందులో భాగంగా ఐదుగురు ఎస్ఐలతో ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసామన్నారు. ఈ బృందాలు ఒడిస్సా, చత్తీస్ ఘడ్,ఢిల్లీ, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్ళి, గంజాయి కేసులతో ప్రమేయం ఉన్న ఇతర వ్యక్తుల సమాచారాన్ని రాబట్టనున్నారు. ఈ బృందాల గంజాయి కేసుల్లో ఇప్పటి వరకు సాధించిన సమాచారాన్ని మరింత విస్తృతం చేసి, ఆయా కేసులతో ప్రమేయం ఉన్న సూత్రధారులు, ఇతర నిందితులు లింకులను ఛేధించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నెల రోజుల వ్యవధిలోనే జిల్లాలో గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతున్న వారిపై 22 గంజాయి కేసులు నమోదు చేసి, 65మంది నిందితులను అరెస్టు చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. వీరితోపాటు గంజాయిని సేవిస్తున్న మరో 35 మందిని, వారికి గంజాయిని తక్కువ మొత్తంలో విక్రయిస్తున్న 27మంది చిన్న వ్యాపారులను (పెడ్లర్స్) అరెస్టు చేసి, రిమాండుకు తరలించినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు ఇప్పటికే జిల్లా పోలీసు యంత్రంగా కఠిన చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా గతంలో బొడ్డవర వద్ద ఉన్న ఒక చెక్ పోస్టుకు అదనంగా మరో నాలుగు చెక్ పోస్టులను పాత బొబ్బిలి, పిట్టాడ, తుమ్మికాపల్లి, కొట్టక్కి వద్ద ఏర్పాటు చేసామన్నారు. వీటితోపాటు డైనమిక్ వాహన తనిఖీలను ఆకస్మికంగా, జిల్లా వ్యాప్తంగా వేరు వేరు ప్రాంతాల్లో చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## రామకృష్ణ గురుకులంలో కృష్ణాష్టమి వేడుకలు





రెంటచింతల, (శుభోదయం న్యూస్): కృష్ణాష్టమి వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో సోమవారం జరుపుకున్నారు. స్థానిక రామకృష్ణ గురుకులం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో అందంగా ముస్తాబై వచ్చి ఆహుతులను అలరించారు. అనంతరం శ్రీకృష్ణుని భక్తి గీతాలాపనలతో పలువురు చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పండుగ విశిష్టతను పాఠశాల అధ్యక్షుడు ఆత్మకూరి నాగేశ్వరరావు విద్యార్థులకు వివరించారు. ద్వాపర యుగంలో శ్రీముఖ నామ సంవత్సరం శ్రావణమాసంలో బహుళ అష్టమి నాడు అర్ధరాత్రి రోహిణి నక్షత్రంలో దేవకీ వసుదేవులకు అష్టమ సంతానంగా శ్రీకృష్ణుడు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయన్నారు. శ్రీ మహా విష్ణువు అవతారాల్లో ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణావతారం ఎంతో విశిష్టమైనదని, అందుకే శ్రీకృష్ణ పరమాత్మ అవిర్భవించిన దివ్య తిథినే కృష్ణాష్టమిగా జరుపుకుంటున్నామన్నారు. కృష్ణాష్టమి నాడు కేవలం భగవానుని పూజించడమే కాక ఆయనలోని కొన్ని మంచి లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. శ్రీకృష్ణ భగవానుడు తన లీలల ద్వారా భక్తులకు జ్ఞానోపదేశం చేశాడన్నారు. ధర్మ పరిరక్షణలో రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించిన శ్రీకృష్ణుడు అందరికీ ఆదర్శప్రాయుడన్నారు.ప్రతి విషయంలోనూ స్వార్థం,ఈర్ష్య,అసూయ, రాగద్వేషాలను విడనాడినప్పుడే మానవజన్మకు సార్ధకత చేకూరుతుందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం చిన్నారుల కేరింతల మధ్య ఆహ్లాదభరితంగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతి ప్రదానం చేశారు.రెంటచింతలలోని కృష్ణ మందిరం, ఉట్ల స్తంభాల వద్ద యాదవ్ సంఘం ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.

## శ్రీ నాగరప్పమ్మ తల్లి కొలుపుల కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి దద్దాల



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్ ):పిసిపల్లి గుదేవారిపాలెం లో శ్రీ నాగరప్పమ్మ తల్లి కొలుపులలో కనిగిరి వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి,పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్రా రెడ్డి, య సి నాయకులు కటికల వెంకటరత్నం నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి వాకమల్లు రాజశేఖర్ రెడ్డి, ముద్దపాడు సర్పంచ్ అరుణ రాజశేఖర్ రెడ్డి చెన్నూపాటి వెంకట్రావు రేగుల బాలయ్య ఎన్.శ్రీకాంత్ చౌదరి మరెళ్ల సర్పంచ్ పరిమి వెంకట్రావు రేగుల సుధాకర్ గుదే వీరయ్య కుందూరు సుబ్బయ్య మక్కెన బాలకృష్ణ మన్నెం వెంకట్రావు ఏనుగంటి సుబ్బారావు గుదే కోటేశ్వరరావు వైసీపీ నాయకులు ఆదినారాయణ రెడ్డి వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బోగోలులో వేణుగోపాలస్వామికి గ్రామోత్సవం



కావలి, (శుభోదయం న్యూస్): బోగోలుమేజరుపంచాయతీ యాదవపాలెం లోని శ్రీవేణు గోపాలస్వామివారికి మంగళవారం శ్రీకృష్ణజన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని పురవీధులలో గ్రామోత్సవంనిర్వహించడం జరిగింది. యాదవ పాలానికి చెందిన నూకసాని శ్రీనివాసులు రాజ్యలక్ష్మి, పూర్ణచంద్రరావు మమత, దంపతులు ఉభయకర్తలుగావ్యవహరించగా ఆస్థానపండితులు శ్రీ వేదగిరి సుందరాచార్యులు, వేదగిరి వెంకటాచార్యులు, స్వామివారికి సుప్రభాతసేవ పంచామృతఅభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.పూజాకార్యక్రమంలో విశేషంగాభక్తులుపాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## బెంగాల్లో 48వేల రేప్ కేసులు పెండింగ్

### మమతపై కేంద్రం ఫైర్.. సీఎంకు కేంద్రమంత్రి లేఖ



న్యూఢిల్లీ, ఆగస్టు 26: పశ్చిమ బెంగాల్ సీఎం మమత తీరుపై కేంద్రప్రభుత్వం విరుచుకుపడింది. ఆ రాష్ట్రానికి తాము 123 ఫాస్ట్‌ట్రాక్/పోక్సో కోర్టులు మంజూరు చేస్తే కేవలం ఆరు మాత్రమే ఏర్పాటు చేశారని ఆక్షేపించింది.అది కూడా గత ఏడాదే అందుబాటులోకి తెచ్చారని పేర్కొంటూ కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి ఘాటుగా ఆమెకు లేఖ రాశారు. దేశవ్యాప్తంగా రోజుకు సగటున 90 రేప్ కేసులు నమోదవుతున్నాయని.. దోషులకు 15 రోజుల్లోనే కఠిన శిక్షలు విధించేలా పార్లమెంటులో చట్టం చేయాలని మమత ప్రధాని మోదీకి ఇటీవల లేఖ రాశారు.దీనిపై అన్నపూర్ణాదేవి తీవ్రంగా స్పందించారు. బెంగాల్లో 48,600 అత్యాచార, పోక్సో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. కష్టాల్లో ఉన్న మహిళలు, పిల్లలను దుకోవడానికి కేంద్రం.. 181, 112, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులోకి తెస్తే.. ఎన్ని సార్లు గుర్తుచేసినా మమత సర్కారు వీటిని అమలు చేయలేదన్నారు.